


తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
వరంగల్ | సోమవారం - 16 - ఫిబ్రవరి 2026 | సంపుటి:3 | సంచిక:259 | పేజీలు:8 | వెల: రూ.5 | www.telanganamuchatlu.in


# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

## తెలంగాణ జాగృతి కార్యాలయంలో ప్రత్యేక పూజలు.. భోగ్ బండార్ నిర్వహణ



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ 287వ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొని సేవాలాల్ విగ్రహానికి పూలమాలలు అర్పించారు. బంజారా సంప్రదాయాల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా భోగ్ బండార్ నిర్వహించి, సేవాలాల్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. బంజారా పూజారులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రార్థనలు నిర్వహించి సమాజ శ్రేయస్సు కోరారు. సేవ, సత్యం, సమానత్వం అనే విలువలను సేవాలాల్ బోధించారని పలువురు నాయకులు గుర్తుచేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎల్ రూప్ సింగ్, పలువురు బంజారా పూజారులు, జాగృతి బంజారా నాయకులు పాల్గొన్నారు. బంజారా సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణకు తెలంగాణ జాగృతి కట్టుబడి ఉందని తెలిపారు. సంత్ సేవాలాల్ ఆశయాల మార్గంలో సమాజ అభివృద్ధి కొనసాగాలని, యువత ఆయన బోధనలను అనుసరించాలని నాయకులు పిలుపునిచ్చారు. జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ముగిశాయి.




## తెలుగు రాష్ట్రాల్లో మహాశివరాత్రి ఉత్సాహం

### భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని శైవక్షేత్రాలు 'ఓం నమః శివాయ' నామస్మరణతో మార్మోగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తడంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. శ్రీశైలం, వేములవాడ, కాళేశ్వరం, కోటిపల్లి వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పవిత్ర నదుల్లో స్నానాలు ఆచరించిన భక్తులు శివనామ స్మరణ చేస్తూ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.

మిగతా 2లో..




## బంజారాల ఆరాధ్యదైవానికి నల్లమలలో మహా పుణ్యక్షేత్రం

### ప్రపంచ స్థాయి నిర్మాణానికి సీఎం ప్రకటన

తండాలకు రోడ్లు, పాఠశాలలు, మౌలిక వసతులపై దృష్టి

సేవాలాల్ జయంతి ఉత్సవాలు అక్కడే నిర్వహణ

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):**

బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ పుణ్యక్షేత్రాన్ని నల్లమల అటవీ ప్రాంతంలో నిర్మిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. వచ్చే ఏడాది సేవాలాల్ జయంతి ఉత్సవాలను అక్కడే నిర్వహించేలా, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా అత్యద్భుతంగా క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇప్పటికే 20 ఎకరాల భూమిని కేటాయించినట్లు వెల్లడించారు.

మిగతా 2లో..

## కొత్తగూడెంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

### మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి ఐదుగురు స్వతంత్ర కార్పొరేటర్లు

సిపిఎం మద్దతుతో 28కి చేరిన కాంగ్రెస్ బలం

మేయర్ పదవిని చెరి రెండున్నర సంవత్సరాల చొప్పున పంచుకునే ఒప్పందం



**కొత్తగూడెం, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఐదుగురు స్వతంత్ర కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ పరిణామంతో కార్పొరేషన్‌లో అధికార సమీకరణాలు కీలక మలుపు తిరిగాయి.
సిపిఎం మద్దతుతో కలిపి కాంగ్రెస్ బలం 28కి చేరినట్లు సమాచారం. ఈ మార్పుతో కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం బలపడినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. స్థానిక రాజకీయాల్లో ఈ పరిణామం చర్చనీయాంశమైంది. మేయర్ పదవిని చెరి రెండున్నర సంవత్సరాల చొప్పున పంచుకునేలా సిపిఐ-కాంగ్రెస్ మధ్య ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది.

మిగతా 2లో..

## 1008 నదుల జలాలతో జలలింగాభిషేకం



- మహాశివరాత్రి సందర్భంగా ఫసల్‌వాడిలో వైభవం
- మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా ప్రదక్షిణలు
- వేలాది భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):** మహాశివరాత్రి పురస్కరించుకుని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాడి గ్రామంలోని శ్రీ జ్యోతిర్ వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన జలలింగాభిషేకంలో పాల్గొన్నారు.

మిగతా 2లో..

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అరాచకాలు: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

- తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్
- పారదర్శకంగా మేయర్, చైర్మన్ ఎన్నికలు జరపాలని డిమాండ్



2లో

## మధిరలో కాంగ్రెస్ కౌన్సిలర్లతో భట్టి భేటీ

- క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం
- పట్టణాభివృద్ధిపై దిశానిర్దేశం



2లో



## కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీకి మెజారిటీ లేదు

### మంత్రి పొన్నం ప్రభాకర్

నిజామాబాద్ మాదిరిగానే ఇక్కడ కూడా స్పష్టమైన ఆధిక్యం లేదని వ్యాఖ్య

డెమోక్రటిక్ విధానంలోనే మేయర్ ఎన్నిక జరగాలని స్పష్టం

**కరీంనగర్, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 60 సీట్లలో బీజేపీకి 28 సీట్లు మాత్రమే వచ్చాయని, అక్కడ పార్లమెంట్ సభ్యుడు మెజారిటీ లేదని ప్రకటించి ప్రతిపక్షంలో కూర్చుంటామని చెప్పారని గుర్తుచేశారు. కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలు మిగతా సీట్లు గెలుచుకున్నాయని, అక్కడి పరిస్థితి ఎలా మారుతుందో భవిష్యత్ నిర్ణయిస్తుందని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో మొత్తం 69 సభ్యులు ఉన్నారని, అందులో బీజేపీకి 30 మంది మాత్రమే ఉన్నారని వివరించారు. అయినప్పటికీ మేయర్ అవుతామని బండి సంజయ్ ప్రకటించడం రాజకీయంగా సమంజసం కాదని వ్యాఖ్యానించారు. గతంలో తమ పార్టీ 13 సీట్లు గెలిచినప్పటికీ కరీంనగర్‌లో మేయర్ పదవిని సాధించామని గుర్తుచేశారు.

మిగతా 2లో..

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# తెలుగు రాష్ట్రాల్లో మహాశివరాత్రి ఉత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయం, కాళేశ్వరంలోని ముక్తేశ్వర స్వామి ఆలయం, కీసర, వరంగల్ ప్రాంతాల చారిత్రక శివాలయాలు భక్తజన సంద్రంగా మారాయి. 'హర హర మహాదేవ', 'శంభో శంకర' అంటూ జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణాలు దద్దరిల్లుతున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు వైభవంగా జరుగుతున్నాయి. రాత్రివేళ శివపార్వతుల కల్యాణ మహోత్సవాలు, జాగరణ కార్యక్రమాల కోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రవాణా సంస్థలు ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించారు. ఈ పవిత్ర దినాన ఉపవాసం ఉండి, రాత్రంతా జాగరణ చేస్తే సకల పాపాలు తొలగి పుణ్యఫలం లభిస్తుందనే విశ్వాసంతో భక్తులు ఆచారాలను నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

# బంజారాల ఆరాధ్యదైవానికి నల్లమలలో మహా పుణ్యక్షేత్రం

(మొదటి పేజీ తరువాయి)

ఆదివాసీలకు ఆదిలాబాద్‌లో నాగోబా దేవాలయం, మేడారంలో సమ్మక్క-సారలమ్మ పుణ్యక్షేత్రం ఉన్నట్టుగా బంజారాలకు ప్రత్యేక క్షేత్రం లేదని సీఎం పేర్కొన్నారు. అందువల్ల ప్రపంచంలోనే విశిష్టమైన పుణ్యక్షేత్రంగా, గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ పోరిక బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలోని



అన్ని తండాలు, గూడాలకు తప్పనిసరిగా బీటీ రోడ్లు ఉండాలని, ప్రతి గ్రామపంచాయతీలో పాఠశాల, పంచాయతీ భవనం నిర్మించాలని సీఎం సూచించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా కల్పించడంతో పాటు అటవీ ప్రాంతాల్లో సోలార్ పంపుసెట్లను ఏర్పాటు చేయాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. గిరిజనుల అభివృద్ధి కోసం సమగ్ర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ మానవజాతిని శాంతి, సన్మార్గంలో నడవాలని బోధించిన మహనీయుడని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో లంబాడా సోదరుల పాత్రను స్మరించుకుంటూ వారికి సంక్షేమం, అభివృద్ధి, గౌరవం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఎం సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, బంజారాలు ప్రదర్శించిన ఉత్పత్తులను పరిశీలించారు.

# కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీకి మెజారిటీ లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు కూడా అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్ర ప్రభుత్వ సలహా సూచనల మేరకు వ్యవహరిస్తాయని, ముఖ్యమంత్రి లేదా మంత్రుల జోక్యం లేదని స్పష్టం చేశారు. స్థానికంగా గెలిచిన ప్రజా ప్రతినిధులే తమ ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటారని మంత్రి తెలిపారు. నిజామాబాద్‌లో మెజారిటీ లేకపోతే ఎలా ప్రతిపక్షంలో కూర్చోవాలనుకుంటే, కరీంనగర్‌లో కూడా అదే విధంగా వ్యవహరించాలని సూచించారు. డెమోక్రటిక్ పద్ధతిలో గెలిచిన కార్పొరేటర్లు మేయర్‌ను ఎన్నుకుంటారని, ముఖ్యమంత్రి లేదా మంత్రులు ప్రజా ప్రతినిధులను ప్రభావితం చేస్తారని చెప్పడం సరైంది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో తాము ఎవరికి వ్యతిరేకం కాదని, బీజేపీ గెలిచిన 30 మందికీ, మిగతా 36 మందికీ శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ లాంటి మూడు లక్షల ఓటర్లున్న, తెలంగాణలోనే అత్యధిక డివిజన్లు కలిగిన కార్పొరేషన్ అభివృద్ధి కోసం మంచి పాలకవర్గం అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. మెజారిటీ ఉంటే అడ్డుపడబోమని, ఎవరికీ వ్యతిరేకంగా వ్యవహరించబోమని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసమే కాకుండా అభివృద్ధి దిశగా సహకరిస్తామని, 16వ తేదీన ఏమవుతుందో చూడాలని పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత ఇతర చోట్ల క్యాంపులు జరిగినా, ప్రస్తుతం కొత్తగా క్యాంపులు ఏర్పాటు చేయలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# మహాశివరాత్రి సందర్భంగా వైరాలో శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనం

- సతీసమేతంగా పూజల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి
- సుభిక్ష తెలంగాణ కోసం పరమశివుడికి ప్రార్థనలు
- భక్తుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఏర్పాట్లు

**ఖమ్మం, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సతీసమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.



ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలని పరమశివుడిని ప్రార్థించినట్లు చెప్పారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శివాలయాలకు వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులకు తాగునీరు, భద్రత, పారిశుద్ధ్య ఏర్పాట్లు సమకూర్చినట్లు వెల్లడించారు. పండుగను శాంతి, సామరస్యాలతో జరుపుకోవాలని ప్రజలను కోరారు. భక్తి భావంతో నిర్వహించే ఈ పర్వదినం సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు.

# మహబూబ్ నగర్ కార్పొరేటర్లకు కేటీఆర్ అభినందనలు

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వక భేటీ
- విజయానికి కృషి చేసిన వారికి ప్రశంసలు

**మహబూబ్ నగర్, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):** మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భారత రాష్ట్ర సమితి కార్పొరేటర్లు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావును మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గెలుపొందిన ప్రజా ప్రతినిధులు పూలగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ విజయానికి శ్రమించిన ప్రతి కార్యకర్తకు



అభినందనలు తెలుపుతూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి కార్యక్రమాలు సమర్థంగా అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. మహబూబ్ నగర్ నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని, మౌలిక వసతుల బలోపేతం, ప్రజా సేవల మెరుగుదలపై దృష్టి సారించాలని తెలిపారు. ప్రజల ఆశయాలను ప్రతిబింబించే విధంగా పాలన కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు తమకు లభించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేసి, నగర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ నాయకత్వం మార్గదర్శకత్వంలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# 1008 నదుల జలాలతో జలలింగాభిషేకం

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని 1008 నదుల నుంచి సేకరించిన తీర్థజలాలతో ఈ విశిష్ట అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో చేపట్టిన గరక పూజలో భాగంగా మంత్రి స్వయంగా నదీజలాలతో నిండిన బిందెను తలపై మోసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి జలలింగానికి అభిషేకం చేశారు. వేద మంత్రోచ్ఛరణల నడుమ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.

అనంతరం జలలింగం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుభిక్షం కలగాలని ప్రార్థించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తి భావంతో పూజలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది శివభక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులకు తగిన ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అరాచకాలు: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీకి ముప్పై శాతానికి పైగా ఓట్లు వచ్చాయని పేర్కొన్నారు. 2020లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నాలుగు మున్సిపాలిటీలు మాత్రమే వచ్చాయని గుర్తుచేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక శాఖలను తన వద్ద ఉంచుకుని ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్నారని విమర్శించారు. మున్సిపల్, హోం, విద్యా శాఖలను తన వద్ద ఉంచుకోవడంతో అధికార దుర్వినియోగం జరుగుతోందని ఆరోపించారు. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి వద్ద ఉండటంతో ఆస్తి వ్యాపారం పూర్తిగా పడిపోయిందని వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికలను వారం రోజుల్లోనే ముగించారని, అభ్యర్థులను ఎంపిక చేసుకునే సమయం కూడా ఇవ్వలేదన్నారు. నామినేషన్లు వేయడానికి వచ్చిన అభ్యర్థులను బయటపెట్టిన ఘటనలు జరిగాయని ఆరోపించారు.

వికారాబాద్ సభలో హస్తం గుర్తుకు ఓటు వేయాలని ముఖ్యమంత్రి చెప్పినా ఎన్నికల సంఘం నోటీసులు ఇవ్వలేదని అన్నారు. మోడల్ నియమావళిని ఎవరైనా ఉల్లంఘిస్తే ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి, నిజామాబాద్‌లో ధర్మపురి అరవింద్ పోలీసులను దూషించారని, జగ్గారెడ్డి రౌడీషీటర్లతో వచ్చి హోంగార్డులను అవమానించారని పేర్కొన్నారు. శివకుమార్ యాదవ్ అనే సీఐకి ప్రెసిడెన్షియల్ అవార్డు వచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ, అధికారులపై దాడులు సహించబోమన్నారు. బీఆర్ఎస్‌కు 788 వార్డులు వచ్చాయని, తమ పార్టీకి 15 శాతం ఓట్లు వచ్చాయని ప్రచారం చేయడం తప్పుడు సమాచారమని ఆరోపించారు. కొన్ని పత్రికలు ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా విషం చిమ్ముతున్నాయని వ్యాఖ్యానించారు. 2020లో బీఆర్ఎస్ 110 మున్సిపాలిటీలు గెలిచిందని, ప్రస్తుతం 36 మున్సిపాలిటీలు హంగ్‌లో ఉన్నాయని తెలిపారు. హంగ్ మున్సిపాలిటీలను ఏమైనా చేసి కాంగ్రెస్ గెలవాలని ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. చైర్మన్, మేయర్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోరారు.

# మధిరలో కాంగ్రెస్ కౌన్సిలర్లతో భట్టి భేటీ

**మధిర, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):** మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్లతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజా ప్రతినిధులను అభినందించి, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు.

పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవాభావంతో వ్యవహరించాలని కౌన్సిలర్లకు దిశానిర్దేశం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని, ఎన్నికల హామీలను అమలు చేయడానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. మధిర పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. సమావేశం సానుకూల వాతావరణంలో కొనసాగింది.



# కొత్తగూడెంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ అవగాహనతో కార్పొరేషన్ పరిపాలనలో స్థిరత్వం తీసుకురావాలనే ఉద్దేశం ఉన్నట్లు పార్టీ నాయకులు చెబుతున్నారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో జరిగిన ఈ పరిణామం జిల్లా రాజకీయాల్లో ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. రానున్న రోజుల్లో అధికార మార్పిడి, మేయర్ ఎన్నికల ప్రక్రియపై స్పష్టత వచ్చే అవకాశముంది.



# మహాశివరాత్రి సందర్భంగా కీసరగుట్టలో ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక పూజలు

మేడ్చల్ జిల్లా, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకు ని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ను దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ఎంపీకి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులతో మాట్లాడిన ఆయన, మహాశివరాత్రి సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. అలాగే ఆలయానికి వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేసిన త్రాగునీరు, క్యూలైన్లు, పార్కింగ్, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లను ఎంపీ ఈటల రాజేందర్ స్వయంగా పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.



# సాహిత్య సంగ్రామంలో కట్టెకోలకు సత్కారం

- పలువురు సాహితీ ప్రముఖుల అభినందనలు

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు)

రామదాసు సాహితీ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని కూకట్‌పల్లిలో నిర్వహించిన సాహిత్య సంగ్రామంలో ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్యను మెమెంటుతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సేవా సంస్థ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. సంగ్రామం వేదికలో పదిమంది కవుల నుండి పది అంశాలను తీసుకున్నారు ఆ పది అంశాలను లాటరీ తీసి సత్యం శివం సుందరం అనే అంశంపై అర్థగంట సమయంలో కవుల చేత కవయిత్రుల చేత కవితలను రాయించారు. అనంతరం సాహిత్య సంగ్రామంలో కవులు చేత కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనం కట్టెకోల మానవత్వం ఆవిష్కరించు శీర్షికన రాసిన కవితను ఆలపించారు. అనంతరం జరిగిన సభలో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం విశ్రాంత రిజిస్టార్ ఆచార్య టి గౌరీ శంకర్, రామదాసు సాహితీ కళా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామదూత కోటేశ్వర రావు, ప్రముఖ కవులు విశ్లేషకులు రామకృష్ణ చంద్రమౌళి, గంటా మనోహర్ రెడ్డి, కుసుమ ధర్మన్న కళా పీఠ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ రాధా కుసుమ, బీమా శ్రీనివాసరావులు నరసయ్యను మెమెంటోతో శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు.



# మహాశివరాత్రి సందర్భంగా శివ సాయి దేవాలయంలో ప్రత్యేక పూజలు

కుషాయిగూడ, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొ ని కుషాయిగూడ డివిజన్ పరిధిలోని శివ సాయి నగర్‌లో ఉన్న శివ సాయి దేవాలయం లో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, ఆర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సాయిలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ బర్ల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. కమిటీ సభ్యులు కొండగళ్ల అశోక్, కాసుల రమేష్ రావు, షాబాద్ దామోదర్ రెడ్డి, శ్రీరాములు, చక్రపాణి, బాణాల రామకృష్ణారెడ్డి, కృష్ణ, శ్రీనివాస గాంధీ, రాజు గౌడ్, కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, సరికొండ రమేష్, శివలింగం, సత్యనారాయణ రెడ్డి, జూపల్లి అశోక్, కందుల సత్యనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేసి కార్యక్రమం శాంతియుతంగా ముగిసింది.

# కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని

- బిఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర నాయకులు గిన్నారపు మహేందర్, నల్ల స్వామి

ధర్మసాగర్,ఫిబ్రవరి15(తెలంగాణ ముచ్చట్లు):



ధర్మసాగర్ మండలానికి చెందిన భవన నిర్మాణ రంగ కార్మికుల సమావేశం కరుణపురం గ్రామంలో నిర్వహించారు.ఈ సమావేశానికి బిఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రమ శక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గిన్నారపు మహేందర్,నల్ల స్వామి లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్‌లుగా మార్చడం దురదృష్టకరమని అన్నారు. కార్మిక పరిహార చట్టం2019, పారిశ్రామిక సంబంధాల చట్టం2020, సామాజిక భద్రతా చట్టం2020,వృత్తి భద్రత, ఆరోగ్యం మరియు పని ప్రదేశాల పరిస్థితుల చట్టం 2020లను అమల్లోకి తేవడం ద్వారా కార్మిక హక్కులు క్షీణించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

నూతన కోడ్‌ల అమలుతో యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేసే హక్కు పరిమితమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని మార్చి 12 గంటల పని విధానానికి దారితీసే పరిస్థితులు సృష్టించబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమను కార్పొరేట్ సంస్థలకు చౌకగా అందించే విధంగా విధానాలు రూపొందించబడుతున్నాయని ఆరోపించారు.నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి పాత 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మరియు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ధర్నాలు, రాస్తారోకోలు వంటి ఆందోళనలు చేపట్టేందుకు కార్మికులను సంఘటితం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో కార్మిక నాయకులు జిల్లీల జాను, మైదం ఉపేందర్, ఏకెల్ని ఏలీయా, బైరపాక సుధాకర్, ముగల వెంకన్న, కుథతి సమ్మయ్య, కట్ట శంకర్, ముదురుకొల్ల ఉపేందర్, చిట్యాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు

- సేవాలాల్ ఆలయంలో ఘనంగా ఉత్సవాలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, బైక్ ర్యాలీ

ఖిలావరంగల్,ఫిబ్రవరి15(తెలంగాణ ముచ్చట్లు):





బంజారాల ఆరాధ్య దైవంగా కొలిచే సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ గోర్మాటి మలావ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని రంగశాయిపేట నాయుడు పెట్రోల్ పంపు వద్ద గల సేవాలాల్ మందిరంలో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి ప్రత్యేకపూలు చేశారు. బంజారాల సాంప్రదాయాలతో హోమం( భోగ్ బండారో), వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బంజార నాయకులు మాట్లాడుతూ త్వరలోనే సేవాలాల్ మందిరాన్ని పూర్తి స్థాయిలో నిర్మిస్తామని అందుకు ప్రభుత్వం సహకారం అందించాలని అన్నారు.

## ఫేక్ డాక్యుమెంట్ లతో భూమిని కబ్జా చేసేందుకు యత్నాలు

కొందరు దుండగులతో కలిసి వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం బజ్జు తండా కు చెందిన సర్పంచ్ జాటోత్ రవి సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని చోరీ చేయడం జరిగిందని, ఫేక్ డాక్యుమెంట్లతో సేవా లాల్ మహారాజ్ మందిరం ను కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అతని వెంట ఉన్నవారిని ఎవర్ని కూడా వదిలిపెట్టే ప్రసక్తి లేదని కార్పొరేటర్ జలగం అనిత రంజిత్ అన్నారు.

బంజారాల వేశదారణలతో చిన్నారులు, మహిళలు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం అన్నదాన కర్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడు పెట్రోల్ పంపు నుండి ఖిలావరంగల్ పెట్రోల్ పంపు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడు కల్లో నిర్వహణ కమిటీ అధ్యక్షులు భూక్య రవీందర్ నాయక్, ఉపాధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్, ప్రధాన కార్యదర్శి తారాచంద్ నాయక్, కోశాధికారి మహేశ్వర్ నాయక్, రాము నాయక్, మల్సూర్ నాయక్, సీతారాం నాయక్, బాదావత్ బాలాజీ నాయక్, హరిలాల్ నాయక్, వీరన్న నాయక్, బద్రు నాయక్, ప్రసాద్ నాయక్, హుస్సేన్ నాయక్, 44వ డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క కొమురెల్లి యాదవ్, 43వ డివిజన్ అధ్యక్షుడు చింతా ప్రకాష్, మాదుగుల రాజ్ కుమార్, లోక్ నాయక్, విజయ్ మాలోత్, తిరుపతి, సేవాలాల్ టి వి అధినేత సునీత,నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# కాప్రాలో శివ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహణ

కాప్రా, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు) :





ఉప్పల్ నియోజకవర్గంలో కాప్రా ప్రాంతంలోని 400 సంవత్సరాల అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం లో పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.నూతన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా శివ కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులచే ఘనంగా నిర్వహించారు. మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హరహర మహాదేవ శబ్దాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.ఈ సందర్భంగా ఈవో రవి శర్మ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మల్లారెడ్డి, నరేందర్ గౌడ్, బాబురావు, వినోద్, శ్రీధర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.మొత్తంగా శివ కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా జరిగింది.

# మహాశివరాత్రి సందర్భంగా కీసరగుట్టలో భక్తుల రద్దీ

– ప్రముఖుల దర్శనం

కీసర గుట్ట , ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):





మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకు ని మేడ్చల్ జిల్లాలోని కీసరగుట్ట శ్రీ భవాని సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ ఉప్పొంగింది. తెల్లవారుజాము నుంచే వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం క్యూ లైన్లలో వేచి ఉండగా, దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పట్టింది. ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి.ఈ సందర్భంగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రోడ్లుభవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులతో కలిసి వారు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, కీసర నుండి గుట్ట వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణ పనులకు వారం రోజుల్లో శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. భక్తులకు మెరుగైన రవాణా, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# అణచివేతలో గొంతెత్తే కవిత్వం..

అభినందనాల కోసం సంబరపడితే
బాగుంటుంది,
కానీ విమర్శను తీసుకునే ధైర్యం లేకపోతే
కవి కాదు.

మీ పద్యాలు, ప్రసలు, సొల్లు కథలు
మనోభావాల రక్తం లేనివి.
పుస్తకాలు, అవిష్కరణలు, కవర్ పేజీ
బొమ్మలు
ఇవి సాహిత్యం కాదూ, డెప్త్ లేని
సౌందర్యం మాత్రమే.

నిజమైన కవి, రచయిత
పేరు, శాలువల, సాహిత్య అవార్డుల కోసం
కాదు
ప్రజల రక్తరేఖ, సామాజిక కష్టాల మధ్య
నిలబడుతాడు.

సాహిత్యం అంటే
పుస్తకాల్లో మెరిసే బంగారు అక్షరాలు కాదు
అది గాయాల నుంచి రాసిన రక్తం
కన్నీళ్లతో తడిసిన కాగితం
నిరాశల చీకటి గుహల్లో
చివరి శ్వాసతో మెరిసే ఒక్క చిన్న దీపం.

సాహిత్యం అంటే
మనం మరచిపోయిన మనిషితనాన్ని
మళ్లీ గుర్తుచేసే ఒక గాయపడిన అద్దం.

కవిత్వం అంటే
పూలవేదికల కాంతి కాదు,
చందమామ నవ్వులు, గాలి వీచిన పాటలు
కాదు.
ఇది నిరుపేదల రక్తరేఖలో,
అణచివేత, బాధ, అసమానత మధ్య నిలిచే
శబ్దం.

కవిత్వం అంటే
ప్రసిద్ధి కోసం పద్యం పాడడం కాదు,
పుస్తక ఆవిష్కరణల కోసం
గీతాలు అలంకరించడం కాదు.
ఇది వేదనను, అసమానతను,
అన్యాయాన్ని
గొంతెత్తి రక్తరేఖల మధ్యన పాడటం,
ప్రతి వీధి, ప్రతి గుండె,
ప్రతి నిస్సహాయ మనసుకు చేరేలా
చేయడం.

కవిత్వం అంటే
చీకటిని ఎదుర్కోవడం,
పద్యాల ద్వారా ప్రజల మనసులు లేపడం,
నిరసన, అణచివేత, అసమానత మధ్య
ధైర్యంగా నిలబడే శబ్దం.



-బసడ
సంపత్ యాదవ్

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## మహా శివరాత్రి సందర్భంగా శివసాయి నగర్ శివాలయంలో భక్తుల రద్దీ

కుషాయిగూడ, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):



ఉప్పల్ నియోజకవర్గం కాప్రాసర్కిల్ కుషాయిగూడ డివిజన్ పరిధిలోని శివసాయి నగర్ శివాలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.తెల్లవారుజామున నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకం, మహామంగళహారతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడ్డాయి.మహాశివరాత్రి ఉపవాస దీక్షలో ఉన్న భక్తుల కోసం కనకదుర్గమ్మ ట్రస్ట్ సభ్యులు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ట్రస్ట్ సభ్యులు నాగరాజు, సుబ్బయ్య, వేణు, భాస్కర్, శ్రీకాంత్, శ్రీను, సురేష్ తదితరుల ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ మహా శివరాత్రి ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన పర్వదినమని, భక్తుల సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.



## కట్టా స్వరూప రాణిని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు ..

ఖమ్మం బ్యూరో,ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డ్ లో విజయం సాధించిన బిఆర్ఎస్ కౌన్సిలర్ కట్టా స్వరూప రాణిని ఆదివారం వారి నివాసం నందు వైరా మున్సిపాలిటీ పరిధిలోని పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మర్యాదపూర్వంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు లక్ష్మీబాయి, ఆదూరి రాధా, ఆధూరి ప్రేమ్ కుమార్. బానోత్ రాము, కెలోత్ రసింహారావు, చాట్ల దానియేలు,దేవరపల్లి కాంతారావు,భుక్య దేవాల,మూడు ఉపేంద్ర, బారోతు సుధాకర్, పమ్మి సాయి,బానోత్ మణికంఠ,మురళి పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి ఐదుగురు స్వతంత్ర కార్పొరేటర్లు

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు)

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా విజయం సాధించిన ఐదుగురు కార్పొరేటర్లు ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. మంత్రి పొంగులేటి సమక్షంలో వీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో 1వ డివిజన్ కార్పొరేటర్ సీరపు సుగుణ, 13వ డివిజన్ కార్పొరేటర్ తలుగు శాంతా, 34వ డివిజన్ కార్పొరేటర్ బట్టు విజయలక్ష్మి, 42వ డివిజన్ కార్పొరేటర్ దున్నపోతుల మణి, 48వ డివిజన్ కార్పొరేటర్ ధర్మసోత్ నరేష్ ఉన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పీఎఫ్ క్లెయిమ్‌లపై కేంద్రం కీలక నిర్ణయం..

దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉద్యోగులు వినియోగిస్తున్న ఉద్యోగుల భవిష్యనిధి సేవలను మరింత వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులకు త్వరగా సేవలు అందేలా కొత్త విధానాలను అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈపీఎఫ్‌వో సేవలను ఆధునికీకరించేందుకు కొత్త వేదికను ప్రారంభించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం పీఎఫ్ క్లెయిమ్ ప్రక్రియ పూర్తవ్వడానికి ఎక్కువ సమయం పడుతుండగా, కొత్త విధానంతో ఈ ప్రక్రియను గణనీయంగా తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటివరకు అధికారులు పత్రాలను పరిశీలించి క్లెయిమ్‌ను ఆమోదించడం లేదా తిరస్కరించడం జరుగుతుండేది. కొత్త విధానంలో ఆటోమేటిక్ విధానం అమల్లోకి రానుండటంతో మానవ జోక్యం తగ్గి క్లెయిమ్‌లు వేగంగా పరిష్కారమవుతాయని అధికారులు చెబుతున్నారు.

కొత్త వ్యవస్థ అమల్లోకి వచ్చిన తర్వాత పీఎఫ్ నగదు ఉపసంహరణ కేవలం మూడు రోజుల్లోనే ఖాతాదారుల బ్యాంకు ఖాతాలో జమయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆధార్, పాన్, బ్యాంకు వివరాలు స్వయంచాలకంగా ధృవీకరించబడటంతో పత్రాల సమర్పణ అవసరం తగ్గుతుంది. వైద్య అత్యవసరాలు, వివాహం, విద్య అవసరాల కోసం చేసే క్లెయిమ్‌లు త్వరగా పరిష్కారం పొందనున్నాయి.

కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి ఈ మార్పులు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఉద్యోగులు ఒకేచోట అన్ని పీఎఫ్ సేవలను పొందేలా కొత్త మొబైల్ అనువర్తనాన్ని కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ మార్పులతో పీఎఫ్ సేవలు మరింత సులభంగా, వేగంగా మారనున్నాయని అధికారులు వెల్లడించారు.

మొత్తంగా ఈ నిర్ణయం ఉద్యోగులకు ఊరటనిచ్చే చర్యగా భావిస్తున్నారు. పీఎఫ్ నగదు కోసం రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి తగ్గి, తక్షణ అవసరాల సమయంలో త్వరగా నగదు అందే అవకాశం కలుగనుంది.

# శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి..

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 15(తెలంగాణ ముచ్చట్లు)





పెనుబల్లి మండలం సోమ్లా నాయక్ తండా బర్మవత్ మంగు నాయక్ అధ్యవవేరంలో. శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జన్మదిన వేడుకలు రంగా రంగా వైభవంగా జరిగింది ముఖ్యఅతిథిగా లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు. ధర్మసోత్ దశరద్ నాయక్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు. కృష్ణ నాయక్.బానోత్ జగన్ నాయక్. నాగేశ్వరావు నాయక్ గంగదేవి పాడు సర్పంచ్ రాధాకృష్ణ నాయక్ క్షత్రియ నాయక్. సర్పంచ్ లక్ష్మీపురం రవీందర్ నాయక్. పెనుబల్లి సర్పంచ్ ప్రసాద్ నాయక్ కోడూరుపాడు సర్పంచ్ వీరన్న నాయక్ తేజవత్ గాదు నాయక్. సంభాశివరావు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. వెంకటేశ్వరావు తదితరులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ముందుగా శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు బర్మవత్ మంగు నాయక్ దశరథ నాయక్ మాట్లాడుతూ బంజారా వంశంలో ధైర్యం, సాహసం కలిగించి, ఆధ్యాత్మిక కిరణాలు ప్రసరింప చేయడానికి జన్మించిన మహనీయుడు సంత్ సేవాలాల్.1739లో అనంతపురం జిల్లా గుత్తి మండలం రాంజీ నాయక్ తండాలో జన్మించాడు

సప్త మాతృకలైన తుల్జా భవాని, మంత్రాల భవాని, సీతలా భవాని, హింగలా మాత, కంకాళి భవాని దోలాంగల్ భవాని, దండి భవాని, మేరా మా మా తల ఆశీస్సులతో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మించెను. ఏక్ జాత్, ఏక్ వాత్, ఏక్ సాత్ అనే ఆలోచనతో ప్రజలను కలిపిన సంఘటనా శీలి. విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని, పూర్వీజులు అందించిన విలువలు, సంప్రదాయం మరిచిపోవద్దని చాటిన మహాత్ముడు.

తండ్రి రామావత్ భీమ్ నాయక్, తల్లి ధర్మణి యాదిలకు జన్మించి, ఆది పరాశక్తి అంశగా జాతి జనులను జాగృతం చేయవచ్చిన కారణ జన్ముడు.

12 ఏళ్ల వయస్సు లో భృగరాజు గురువు సమక్షంలో దీక్ష పొంది, చాంద్రాయణ గుట్ట వద్ద నున్న కాలోకుండ సరస్సు లో స్నానం ఆచరించి, చెన్న కేశవ స్వామి దర్శనం చేసుకుని, పార్వతి దేవీ సమక్షంలో ధ్యాన నిమగ్నుడయ్యాడు.

జంతుబలులను నిరసించి, అమ్మవారికి పొంగలిని నైవేద్యం పెట్టి, భక్తి సాగరంలో మునిగాడు.

తినడానికి తిండి లేకున్నా ధర్మాన్ని వదలక, సబ్లీ పూజ, హోలీ సంప్రదాయ పండుగలతో ప్రజల్లో ధార్మిక భావన పెంచిన గొప్ప వాడు. తిరుపతిలో హతీరామ్ బాబా భక్తిని కొనియాడి, వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకుని,భక్తి మార్గం లో నడవాలని ప్రజలకు బోధించాడు. ఆధ్యాత్మిక చైతన్యంతో నిండి , విలువలు విద్యను ఆర్జించి, నాగరికతతో జీవిస్తూ , ఇతర మతాల్లోకి చేరకుండా, తన ధర్మాన్ని కాపాడుకోవటం అనే సూత్రాలతో ఉద్యమించిన సంత్ సేవాలాల్ మహారాష్ట్ర లో సమాధి పొంది, సేవా నిరతిని, ఆధ్యాత్మిక చింతనను, భగవత్ తత్వాన్ని పంచిన ఈయన, అందరికి మార్గదర్శకుడు అయ్యాడు అని వారు అన్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. పద్మావతి దేవి బాయి పెనంపల్లి మండల అధ్యక్షుడు పండు నాయక్. సోనీ బాయి రూపీ బాయి శిథిలాబాయి మారని బాయి శీను నాయక్ మంగు నాయక్ వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మైరా మురిపెంలో.. పరమశివుని చెంత మంత్రి పొంగులేటి దంపతులు

- ముక్కంటి సన్నిధిలో ఆధ్యాత్మిక పర్యటన
- తీర్థాల, కూసుమంచి, బెండాలపాడు క్షేత్రాల్లో కుటుంబ సమేతంగా పూజలు
- వేద ఆశీర్వచనాల మధ్య మంత్రి దంపతులకు ఆలయాల్లో ఘన స్వాగతం

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 15(తెలంగాణ ముచ్చట్లు)



తీర్థాల, కూసుమంచిలో ఆధ్యాత్మిక వెలుగులు



మహాశివరాత్రి పర్వదినం వేళ ముక్కంటి చెంత భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు తమ ముద్దుల మనుమరాలు మైరాతో కలిసి ఆదివారం ఉమ్మడి జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రాలను సందర్శించారు. పసిప్రాయంలోనే భక్తిభావంతో స్వామివారిని దర్శించుకుంటున్న మైరా మురిపెంలో మంత్రి కుటుంబ సభ్యులు ఆధ్యాత్మికంలో మునిగితేలారు. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ సాగిన ఈ పర్యటనలో మంత్రి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు.

మంత్రి కుటుంబం తొలుత పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం తీర్థాల శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకుంది. త్రివేణి సంగమ క్షేత్రంలో వెలసిన స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మనుమరాలు మైరాతో కలిసి మంత్రి దంపతులు పూజల్లో పాల్గొన్న దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం చారిత్రక ప్రసిద్ధిగాంచిన కూసుమంచి శ్రీ గణపేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. కాకతీయుల శిల్పకళా వైభవానికి నిలువుటద్దంగా నిలిచే ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.

**బెండాలపాడు వీరభద్రుడికి నీరాజనం**

పర్యటనలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడులోని పల్లెర్లబావి శ్రీ వీరభద్రస్వామి వారిని మంత్రి దంపతులు సందర్శించారు. ఆలయ ప్రాంగణంలో మంత్రి దంపతులతో పాటు చిన్నారి మైరాకు అర్చకులు ఆత్మీయ స్వాగతం పలికారు. వీరభద్రుడి సన్నిధిలో భక్తిప్రపత్తులతో నిర్వహించిన విశేష పూజల్లో పాల్గొన్నారు.

**రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి..**

దర్శనానంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. "మహాశివరాత్రి పర్వదినాన రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో విరాజిల్లాలని, తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ పరమశివుడిని వేడుకున్నాను" అని తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓరుగల్లు క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

- మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ,ఫిబ్రవరి15(తెలంగాణ ముచ్చట్లు):





ఓరుగల్లు క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆకాంక్షించారు. కాకతీయ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా నిర్వహించిన కేసీఆర్ క్రికెట్ కప్ 8వ సీజన్ పోటీలు ఘనంగా ముగిశాయి.టోర్నమెంట్‌లో 51వ డివిజన్ జట్టు విజేతగా నిలవగా, 49వ డివిజన్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. స్నేహపూర్వక మ్యాచ్‌లో జర్నలిస్టుల జట్టు విజయం సాధించగా, బీఆర్ఎస్ పార్టీ జట్టు రన్నరప్‌గా నిలిచింది. డిపార్ట్మెంట్ క్రికెట్ విభాగంలో అంజలి కిడ్నీ కేర్ సెంటర్ హాస్పిటల్ జట్టు విజేతగా నిలవగా, సంకీర్తన హాస్పిటల్ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. ప్రతి మ్యాచ్‌కు 'మేన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డులతో పాటు 'మ్యాన్ ఆఫ్ ది సిరీస్', 'బెస్ట్ బౌలర్', 'బెస్ట్ బ్యాట్స్‌మన్'లకు ప్రత్యేక బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేసీఆర్ క్రికెట్ కప్ ఎనిమిదో సంవత్సరం పూర్తి చేసుకోవడం ఆనందకరమని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణకు అభివృద్ధి, ప్రజలకు సంక్షేమం అందుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కేసీఆర్ పేరిట టోర్నీ నిర్వహిస్తున్న కాకతీయ క్రికెట్ అకాడమీ సభ్యులను అభినందించారు.ఓరుగల్లు అంతర్జాతీయ క్రీడాకారులకు వేదిక కావాలని ఆకాంక్షిస్తూ, క్రీడలకు, క్రీడాకారులకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ పోటీలకు వెళ్లే క్రీడాకారులకు గతంలో సహాయం చేసినట్లు పేర్కొంటూ, రాబోయే రోజుల్లో కూడా అండగా ఉంటానని వెల్లడించారు. శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, పోరాట స్ఫూర్తికి క్రీడలు దోహదపడతాయని చెప్పారు. క్రీడాకారుల సంక్షేమానికి ఎల్లవేళలా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్లు జయచందర్, మోహన్ రావు, కిట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, ఉదయభాను రావు, కేసీఏ ఫౌండర్ చైర్మన్ ఫారుక్ అలీ, సభ్యులు షాకీర్, ఖాలీద్, రహీం, సోహెల్, సిరాజ్, అస్లాం, రాజేష్, రాంబాబు తదితరులు, వివిధ డివిజన్లకు చెందిన క్రీడాకారులు, నాయకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి రాజకీయాల్లో క్షణక్షణం ఉత్కంఠ.!

- మున్సిపల్ పీఠానికి తుదివేళ
- నేడు తేలనున్న అధికారం
- సోమవారం కవర్ ఓపెన్
- ఎవరి పేరు బయటపడుతుందో ఉత్కంఠ..
- పట్టణం మొత్తం ఎదురుచూపు
- వేడెక్కిన రాజకీయ వాతావరణం

సత్తుపల్లి, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):

సత్తుపల్లి రాజకీయాల్లో కీలక ఘట్టానికి సమయం ఆసన్నమైంది. మున్సిపల్ పీఠం ఎవరి చేతుల్లోకి వెళ్తుందో నేడు (సోమవారం) తేలనుంది. అధికారికంగా కవర్ ఓపెన్ చేయనున్న నేపథ్యంలో పట్టణమంతా ఉత్కంఠతో ఎదురు చూస్తోంది. పీఠం కోసం పోటీ పడ్డ వర్గాలు చివరి క్షణం వరకు వ్యూహాలు రచించగా, నాయకుల మధ్య చర్చలు జోరుగా సాగుతున్నాయి. కార్యకర్తలు, ప్రజలు తమ తమ అంచనాలు వేస్తూ రేపటి నిర్ణయంపై దృష్టి సారించారు. నేడు (సోమవారం) కవర్ ఓపెన్ అయ్యే క్షణమే సత్తుపల్లి రాజకీయ దిశను నిర్ణయించనుంది. ఎవరి పేరు ప్రకటించబడుతుందో, ఎవరు అధికార పీఠాన్ని అధిరోహిస్తారో తెలియనున్న ఆ క్షణం కోసం పట్టణం మొత్తం ఆత్రుతగా ఎదురుచూస్తోంది.



# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

**నాచారం, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):**





ఉప్పల్ నియోజకవర్గంలోని మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కైలాసగిరి బంజారా భవన్‌లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాకుండా సమస్త ప్రజలకు ఆదర్శమూర్తి అని పేర్కొన్నారు. గిరిజనుల కు దశదిశలను చూపి హైందవ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియజేస్తూ అహింసా సిద్ధాంతానికి పునాది వేసిన మహనీయుడిగా ఆయన నిలిచారని అన్నారు.గిరిజనుల అభివృద్ధి, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు కె. చంద్రశేఖర్ రావు ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించడం రాష్ట్ర గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.24 కోట్ల వ్యయంతో గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా సేవాలాల్ బంజారా భవనాన్ని నిర్మించిందని గుర్తు చేశారు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేసిన ఘనత కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు రాందాస్ నాయక్, శ్రీనివాస్ నాయక్, లింగ నాయక్, రాంజీ, హేమ, విద్య, కమలాకర్, రామచందర్, లచ్చిరాం, చందర్, పాండు తుక్క తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, శేఖర్ గౌడ్, యాకుబ్, పూస రమేష్, చారి, రామకృష్ణ, సామ్ సన్, భూలక్ష్మీతో పాటు బంజారా యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మహాశివరాత్రి వేళ కీసరగుట్టలో లక్షలాది భక్తుల సందడి

- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**కీసర, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):**





మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున నుంచే రాష్ట్ర నలుమూలలతో పాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఝార్ఖండ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు, అధికారులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సతీ సమేతంగా స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి, పాలు, పండ్లు, పూలు, ధూపదీప నైవేద్యాలతో మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నారు. ఆలయ పరిసరాలు "ఓం నమఃశివాయ", "హరహర మహాదేవ" నినాదాలతో మారుమ్రోగాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. తాగునీరు, అన్నప్రసాదం, వైద్య శిబిరాలు, పార్కింగ్, రవాణా సౌకర్యాలు కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.మహాశివరాత్రి వేళ కీసరగుట్ట కేసరి గిరి కొండలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతూ భక్తి పరవశాన్ని చాటిచెప్పాయి.

# బంజారా కాలనీ లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

**కుషాయిగూడ, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):**






ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ కుషాయిగూడ డివిజన్ లోని కృష్ణారెడ్డి నగర్ బంజారా కాలనీలో బంజారా వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, బంజారా సమాజానికి ధైర్యం, సాహసం, ఆధ్యాత్మిక చైతన్యం నింపిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ నీ కొనియాడారు.1739లో రాయలసీమలోని గుత్తి ప్రాంతంలో అవతరించిన శ్రీ సంత్ సేవాలాల్ "ఏక్ జాత్, ఏక్ వాత్, ఏక్ సాత్" అనే భావనతో ప్రజలను ఏకం చేశారని తెలిపారు. విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని, పూర్వీకులు అందించిన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.12 ఏళ్ల వయస్సులో భృగరాజు గురువు సమక్షంలో దీక్ష పొంది, జంతుబలులను నిరసిస్తూ భక్తి మార్గాన్ని ప్రజల్లో విస్తరించారని పేర్కొన్నారు. సత్తీ పూజ, హోలీ వంటి పండుగల ద్వారా ధార్మిక చైతన్యాన్ని పెంపొందించిన ఆధ్యాత్మిక గురువుగా ఆయన నిలిచారని అన్నారు. మహారాష్ట్రలో సమాధి పొందిన శ్రీ సంత్ సేవాలాల్ సేవా నిరతి, ఆధ్యాత్మిక చింతనతో సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సాయిలు, కానిస్టేబుల్ జైపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు టిల్లు యాదవ్, మూర్తుజా, ప్రకాష్ రెడ్డి, జై, హీరాలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బంజారా వెల్ఫేర్ & యూత్ నాయకులు గుగులోత్ వెంకటేష్, శేఖర్, జి శంకర్, సురేష్, వినోద్, డి మల్లేష్, జి కుమార్, పి ప్రశాంత్, ఎల్ రమేష్, జే. జయిల్ సింగ్, బి రాజేందర్, ఈ రాజేష్, ఈ సురేష్ తదితరులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# న్యూఢిల్లీ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ఖమ్మం యువకుడి..

## గోగినేని ఆకాష్ తీసిన విజ్ఞాన సాంకేతిక నేపథ్య స్వల్పచిత్రం 'లూనా'కు ప్రతిష్ఠాత్మక పురస్కారం..

**ఖమ్మం బ్యూరో,ఫిబ్రవరి 15(తెలంగాణ ముచ్చట్లు)**




దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపం వేదికగా వైభవంగా నిర్వహించిన న్యూఢిల్లీ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం లో ఖమ్మం నగరానికి చెందిన యువ దర్శకుడు గోగినేని ఆకాష్ రూపొందించిన విజ్ఞాన సాంకేతిక నేపథ్య స్వల్పచిత్రం 'లూనా' ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకుంది.దేశవ్యాప్తంగా ఎంపికైన పలు చిత్రాల మధ్య 'లూనా' ప్రత్యేక గుర్తింపు సాధించడం గర్వకారణంగా నిలిచింది. ఇప్పటికే ఈ చిత్రం జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ చలనచిత్రోత్సవానికి అధికారికంగా ఎంపికై ప్రశంసలు అందుకుంది. తాజా విజయంతో దర్శకుడు ఆకాష్ సినీ ప్రయాణంలో మరో కీలక మైలురాయి చేరుకున్నాడు. తన సృజనాత్మక దృష్టి, సాంకేతిక నైపుణ్యంతో రూపొందించిన 'లూనా' ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది. ఈ పురస్కారాన్ని హనురోజ్ చేతుల మీదుగా ప్రదానం చేయడం విశేషం. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆకాష్ తరపున ఆయన తల్లిదండ్రులు గోగినేని కిరణ్ కుమార్, హిమబిందు ఫిబ్రవరి 13న జరిగిన రెడ్ కార్పెట్ కార్యక్రమంలో పాల్గొని, 14వ తేదీన పురస్కారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గోగినేని కిరణ్ కుమార్, హిమబిందు మాట్లాడుతూ, "మా కుమారుడు చిన్నప్పటి నుంచే సృజనాత్మకమైన విషయాలా పై ప్రత్యేక ఆసక్తి కనబరిచేవాడు అని . ఎన్నో సవాళ్లు ఎదురైనా తన లక్ష్యాన్ని వదలకుండా కృషి చేశాడు. దేశ రాజధానిలో పురస్కారం అందుకోవడం మా కుటుంబానికి గర్వకారణం. ఖమ్మం పేరు జాతీయ స్థాయిలో వినిపించడం ఎంతో ఆనందంగా ఉంది. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు. ఖమ్మం యువ దర్శకుడి ఈ విజయంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 'లూనా' చిత్రం యువతకు స్ఫూర్తినిస్తూ ఖమ్మం ప్రతిష్ఠను దేశవ్యాప్తంగా చాటింది.





# శివరాత్రి వేళ 15వ బెటాలియన్‌లో మహా అన్నదానం

- కమాండెంట్ అంజయ్య చేతుల మీదుగా ప్రారంభం.
- సర్పంచ్ దొడ్డా రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి శ్రీకారం.

**సత్తుపల్లి, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 15వ బెటాలియన్ పరిధిలోని బి. గంగారం వద్ద ఉన్న శ్రీ భ్రమరాంబికాదేవి సమేత స్వయంభూ మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ ఏ. అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, బెటాలియన్ సిబ్బంది కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కమాండెంట్ ఏ. అంజయ్య, బేతుపల్లి సర్పంచ్ దొడ్డా రాజేంద్ర ప్రసాద్ (అమ్ములు)తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమాండెంట్ అంజయ్య మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా సేవాభావాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి అశోక్, ఆర్.ఐలు వై.ఆర్.ఎస్. నారాయణ, జి. గోపాలరావు, పి. ఉదయకుమార్, ఆర్.ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.




# పూలు, పండ్లతో శివాలయం శోభ.!

- సదాశివుని పాలెంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**సత్తుపల్లి, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని సదాశివుని పాలెం గ్రామంలోని శ్రీ కామాక్షి సమేత సదాశివ లింగేశ్వర స్వామి శివాలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని పూలు, పండ్లతో అద్భుతంగా అలంకరించడంతో భక్తులను ఆకట్టుకుంది. తుమ్మూరు ప్రతాపరెడ్డి పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణాన్ని బంతిపూలు, చామంతులు, గులాబీలు, ఆపిల్స్, కమలాలు, ద్రాక్ష, ఎర్ర అరటిపండ్ల గెలలు తదితర పూలు, పండ్లతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. యానాం నుంచి ప్రత్యేకంగా అరటి గెలలు, పూలు తెప్పించి భక్తుల సహకారంతో సుమారు 10 గంటలపాటు శ్రమించి ఆలయాన్ని ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రతిబింబించేలా అలంకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. తెల్లవారుజాము నుంచి అభిషేకాలు, పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకాలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం భక్తులకు తీర్థం, ప్రసాదాలు అందజేసి ఆలయ ప్రాంగణంలో భక్తి పారవశ్యంతో గడిపేలా ఏర్పాట్లు చేశారు.




# విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు.!

- లక్ష్య సాధనకు విద్యార్థులు శ్రమించాలి.
- న్యూ సాంగ్ స్కూల్ 22వ వార్షికోత్సవం ఘనంగా.

**సత్తుపల్లి, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):**

రేజర్లలోని న్యూ సాంగ్ స్కూల్‌లో 22వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 18 గ్రామాల నుంచి విద్యార్థులు, తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు విద్య ప్రాముఖ్యతపై ప్రసంగించారు. చదువుతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షుడు, విశ్వశాంతి స్కూల్‌కు చెందిన పసుపులేటి నాగేశ్వరరావు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యతోనే పిల్లల భవిష్యత్తు సురక్షితమని పేర్కొన్నారు. విద్యార్థులు లక్ష్య సాధనకు కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమాత డా. సత్యసాయి, న్యాయవాది నాగ పుష్పావతి, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. పాఠశాల అధ్యక్షుడు జైదీప్ ముఖర్జీ, ప్రిన్సిపాల్ సిల్వియా, కారస్పాండెంట్ డా. విక్టర్ ముఖర్జీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు, నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.




తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## అంగరంగ వైభవంగా దర్గా హజరత్ ఖాదర్ బాపు సైలాని అర్మానీఉత్సవాలు

**రాయగూడెం,ఫిబ్రవరి15, (తెలంగాణ ముచ్చట్లు):**



మండలంలోని రాయగూడెం గ్రామ శివారులోని దర్గా హజరత్ ఖాదర్ బాపు సైలాని అర్మానీ 19వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గత 19 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు ఈసారి ఫిబ్రవరి 11 నుండి 15 వరకు కొనసాగాయి.

ఈ సందర్భంగా రాయగూడెం గ్రామ సర్పంచ్ కలకోల్ల మహేష్ దర్గాకు చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరుకున్నారు.పీఠాధిపతి హజరత్ సయ్యద్ మస్తాన్ అలీ, అర్మానీ బాబా మాట్లాడుతూ దర్గా ఉత్సవాలు సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని, అన్ని మతాల ప్రజలు ఐక్యంగా పాల్గొనడం ఆనందకరమని తెలిపారు. సేవ, సహనం, సౌభ్రాతృత్వం వంటి విలువలను సమాజంలో పెంపొందించేందుకు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు ,ధర్మోపదేశాలు నిర్వహించగా, భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలకోల్ల మహేష్, ఉపసర్పంచ్ మంద రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులు బొజ్జ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఆల్పినాకు కొత్త గుర్తు – బీ ఎం డబ్ల్యూ కీలక గుర్తింపు మార్పులు

**జర్మనీ – ఫిబ్రవరి 15 – తెలంగాణ ముచ్చట్లు**

జర్మనీకి చెందిన ప్రముఖ వాహన తయారీ సంస్థ BMW తన ఉపబ్రాండ్ అయిన Alpina కోసం కొత్త గుర్తును ఆవిష్కరించింది. ఈ ఏడాది ప్రారంభంలో ఆల్పినా బ్రాండ్‌పై పూర్తి యాజమాన్య హక్కులు పొందిన అనంతరం ఈ గుర్తింపు మార్పులను చేపట్టినట్లు సంస్థ వెల్లడించింది. భవిష్యత్తులో ఆల్పినా బ్రాండ్‌కు ప్రత్యేక స్థానం కల్పించడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశమని తెలిపింది.

సాధారణ బీ ఎం డబ్ల్యూ మోడళ్లకు మరియు అత్యంత విలాసవంతమైన వాహనాల మధ్యలో ఆల్పినాను ప్రత్యేక స్థాయి విలాసవంతమైన విభాగంగా నిలపాలని సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. కొత్త గుర్తులో “ఆల్పినా” అనే పేరును బీ ఎం డబ్ల్యూ సంస్థ వినియోగిస్తున్న అక్షర రూపంలోనే రూపొందించారు.

ఇకపై ఆల్పినా వాహనాల తయారీ పూర్తిగా బీ ఎం డబ్ల్యూ కర్మాగారాల్లోనే జరగనుందని సంస్థ తెలిపింది. కొత్త గుర్తింపుతో తొలి ఆల్పినా మోడల్ ఈ ఏడాది చివర్లో మార్కెట్లోకి వచ్చే అవకాశముందని వాహన రంగ నిపుణులు పేర్కొంటున్నారు. ఈ మార్పులతో ఆల్పినా బ్రాండ్‌కు ప్రపంచ వ్యాప్తంగా మరింత గుర్తింపు లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# నేరేడ శివయ్య సన్నిధిలో డిప్యూటీ సీఎం భట్టి దంపతుల ప్రత్యేక పూజలు..

- తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కబడ్డీ క్రీడలను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 15(తెలంగాణ ముచ్చట్లు)**





రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దంపతులు ఆదివారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరేడ గ్రామంలో పర్యటించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో వెలసిన శివాలయాన్ని సందర్శించిన ఆయనకు స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

**భక్తిశ్రద్ధలతో శివార్చన**

ఆలయానికి చేరుకున్న భట్టి విక్రమార్క దంపతులకు ఆలయ పండితులు, నిర్వాహకులు పూర్ణకుంభంతో వేద మంత్రోచ్చారణల మధ్య సాదర స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో శివపార్వతులకు దంపతులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

**ఉత్సాహంగా కబడ్డీ పోటీల ప్రారంభం**

ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. మైదానంలోకి వెళ్లిన భట్టి, ఇరు రాష్ట్రాల క్రీడాకారులను వ్యక్తిగతంగా పరిచయం చేసుకుని, వారిని అభినందించారు. స్వయంగా టాస్ వేసి క్రీడలను ప్రారంభించిన ఆయన, యువతలో క్రీడా స్ఫూర్తిని నింపారు. ఆట ప్రారంభమైన తర్వాత భట్టి విక్రమార్క దంపతులు కాసేపు అక్కడే ఉండి ఎంతో ఆసక్తిగా, సరదాగా కబడ్డీ పోటీలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు మరియు భారీ సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## సోక్రటీస్ వర్ధంతి – గెలీలియో జయంతి సందర్భంగా సంస్మరణ సభ

**ఏ ఎస్ రావు నగర్, ఫిబ్రవరి 15 (తెలంగాణ ముచ్చట్లు):**



తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు కమలానగర్ కార్యాలయంలో ప్రముఖ తత్వవేత్త సోక్రటీస్ వర్ధంతి మరియు ప్రముఖ శాస్త్రవేత్త గెలీలియో గెలీలీ జయంతి సందర్భంగా సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ముందుగా సోక్రటీస్ చిత్రపటానికి ఐద్వా నాయకురాలు, మాజీ కౌన్సిలర్ చల్లా లీలావతి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గెలీలియో చిత్రపటానికి సోషల్ మీడియా యాక్టివిస్ట్, ఈసీఐఎల్ మాజీ అధికారి ఎం. భాస్కర్ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు కోమటి రవి మాట్లాడుతూ, గెలీలియో నిజాన్ని నిర్భయంగా ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని పేర్కొన్నారు. నికోలస్ కోపర్నికస్ ప్రతిపాదించిన సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని టెలిస్కోప్ ద్వారా రుజువు చేసి విజ్ఞాన విప్లవానికి దారితీశారని తెలిపారు. మూఢనమ్మకాలపై శాస్త్రీయ దృక్పథంతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఎం. భాస్కర్ రావు మాట్లాడుతూ, సోక్రటీస్ సమాజంలో ప్రశ్నించే స్వభావాన్ని పెంపొందించిన గొప్ప తత్వవేత్త అని అన్నారు. ఆయన బోధనలను ఆయన శిష్యుడు ప్లేటో ప్రపంచానికి పరిచయం చేశారని చెప్పారు. సత్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా లీలావతి, శారద, యాదగిరిరావు తదితరులు ప్రసంగించారు. ఎస్. శ్రీనివాస్, హిందీ పండిట్ లక్ష్మయ్య, ఉమామహేశ్వర రావు, భాస్కర్ రావు, శారద, లీలావతి, రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సభ్యులందరూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అంగరంగ వైభవంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**హనుమకొండ,ఫిబ్రవరి15, (తెలంగాణ ముచ్చట్లు):**





హనుమకొండ జిల్లా బాలాజీ బంజారా కాలనీ గుండ్ల సింగారం సేవాలాల్ ప్రాంగణంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బంజారా పెద్దలు, నాయకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు, యువత, బంజారా సోదర సోదరీమణులు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.కార్యక్రమం ప్రారంభంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. సాంప్రదాయ వేషధారణలో పాల్గొన్న మహిళలు, యువత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ సందర్భంగా నాయకులు రవి నాయక్, రాజు నాయక్, జవహర్లాల్, లాలూ నాయక్, వీ ఎస్ నాయక్, రమేష్ తదితరులు మాట్లాడుతూ సేవ, త్యాగం, నీతి, నిజాయితీ విలువలను సమాజానికి బోధించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక దిక్సూచి అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సమానత్వం, సోదర భావం పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని తెలిపారు.

యువత సేవా భావంతో ముందుకు వచ్చి ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ మాట్లాడుతూ ప్రతి తండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలని, రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లాలని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, నాయకులు ఐక్యంగా గుడి నిర్మాణం కోసం కృషి చేయాలని సూచించారు.లంబాడీల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ మాట్లాడుతూ విద్య, క్రమశిక్షణ, ఐక్యత ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని, సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడవడం సమాజ పురోగతికి అవసరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్, బంజారా బంధుమిత్ర అసోసియేషన్ అధ్యక్షులు వీ ఎస్ నాయక్, గౌరవ అధ్యక్షులు పోరిక జవహర్ లాల్ నాయక్, సేవాలాల్ పూజారి బానోతు శాంతి లాలు నాయక్, నునావత్ జయంతి జవహర్లాల్ నాయక్, పోరిక రమేష్ నాయక్, గుగులోతు వెంకన్న నాయక్, నునావత్ మానస రవి, బోడ రాజేందర్, హరిలాల్ నాయక్, పులి రాజు, ప్రతాప్, దేవ్ సింగ్, వెంకటియా, కిషన్ నాయక్, పోరిక వనిత రవినాథ్, భూక్య మౌనిక మురళి,

ఈర్య నాయక్, బానోతు చుక్కమ్మ, రామచంద్రు నాయక్, ధర్మానాయక్, బిక్షపతి, లోకేష్, సుమన్, రవీందర్, బాలమణి, సునీత, కవిత, అరుణ, విమల, సరిత, రాధిక, మానస, రాజు, విజయ, లక్ష్మణ్, బాలు, బుజ్జమ్మ, సురేష్, మంజి నాయక్, గోదారి, బిల్డర్ రాజు నాయక్, మోహన్ నాయక్, జయంతి, రమా, మాన్సింగ్ నాయక్ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**హనుమకొండ,ఫిబ్రవరి15, (తెలంగాణ ముచ్చట్లు):**





హనుమకొండ జిల్లా బాలాజీ బంజారా కాలనీ గుండ్ల సింగారం సేవాలాల్ ప్రాంగణంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బంజారా పెద్దలు, నాయకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు, యువత, బంజారా సోదర సోదరీమణులు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.కార్యక్రమం ప్రారంభంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. సాంప్రదాయ వేషధారణలో పాల్గొన్న మహిళలు, యువత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ సందర్భంగా నాయకులు రవి నాయక్, రాజు నాయక్, జవహర్లాల్, లాలూ నాయక్, వీ ఎస్ నాయక్, రమేష్ తదితరులు మాట్లాడుతూ సేవ, త్యాగం, నీతి, నిజాయితీ విలువలను సమాజానికి బోధించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక దిక్సూచి అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సమానత్వం, సోదరభావం పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని తెలిపారు.

యువత సేవా భావంతో ముందుకు వచ్చి ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ మాట్లాడుతూ ప్రతి తండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలని, రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లాలని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, నాయకులు ఐక్యంగా గుడి నిర్మాణం కోసం కృషి చేయాలని సూచించారు.లంబాడీల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ మాట్లాడుతూ విద్య, క్రమశిక్షణ, ఐక్యత ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని, సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడవడం సమాజ పురోగతికి అవసరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్, బంజారా బంధుమిత్ర అసోసియేషన్ అధ్యక్షులు వీ ఎస్ నాయక్, గౌరవ అధ్యక్షులు పోరిక జవహర్ లాల్ నాయక్, సేవాలాల్ పూజారి బానోతు శాంతి లాలు నాయక్, నునావత్ జయంతి జవహర్లాల్ నాయక్, పోరిక రమేష్ నాయక్, గుగులోతు వెంకన్న నాయక్, నునావత్ మానస రవి, బోడ రాజేందర్, హరిలాల్ నాయక్, పులి రాజు, ప్రతాప్, దేవ్ సింగ్, వెంకటియా, కిషన్ నాయక్, పోరిక వనిత రవినాథ్, భూక్య మౌనిక మురళి, ఈర్య నాయక్, బానోతు చుక్కమ్మ, రామచంద్రు నాయక్, ధర్మానాయక్, బిక్షపతి, లోకేష్, సుమన్, రవీందర్, బాలమణి, సునీత, కవిత, అరుణ, విమల, సరిత, రాధిక, మానస, రాజు, విజయ, లక్ష్మణ్, బాలు, బుజ్జమ్మ, సురేష్, మంజి నాయక్, గోదారి, బిల్డర్ రాజు నాయక్, మోహన్ నాయక్, జయంతి, రమా, మాన్సింగ్ నాయక్ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పల్సర్ అభిమానులకు శుభవార్త.. మే నాటికి ఎనిమిది కొత్త బైక్‌లు

**పుణే – ఫిబ్రవరి 15 – తెలంగాణ ముచ్చట్లు**



దేశీయ ద్విచక్ర వాహన మార్కెట్లో యువతలో ప్రత్యేక గుర్తింపు పొందిన పల్సర్ శ్రేణిని మరింత బలోపేతం చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. మే 2026 నాటికి పల్సర్ శ్రేణిలో సుమారు ఎనిమిది కొత్త లేదా నవీకరించిన బైక్‌లను మార్కెట్లోకి తీసుకురానున్నట్లు సంస్థ సంకేతాలు ఇచ్చింది.

125 సీసీ నుంచి 400 సీసీ వరకు విస్తరించిన పల్సర్ శ్రేణి సరసమైన ధర, స్పోర్టీ ఆకృతి, శక్తివంతమైన పనితీరుతో యువతను ఆకట్టుకుంటోంది. మారుతున్న వినియోగదారుల అభిరుచులు, పెరుగుతున్న పోటీ నేపథ్యంలో కొత్త నమూనాల్లో ఆకర్షణీయమైన రూపకల్పనతో పాటు ఆధునిక సాంకేతికతను అందించేందుకు సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది.

ఇటీవల పల్సర్ 125, పల్సర్ 150 నమూనాలను 2026 సంస్కరణలుగా నవీకరించగా, ఇప్పుడు 150 సీసీకి పైబడిన విభాగంపై సంస్థ ప్రధానంగా దృష్టి సారిస్తోంది. మెరుగైన పనితీరు, కొత్త సాంకేతిక సౌకర్యాలు, ఆధునిక ఫీచర్లతో ఈ విభాగంలో మార్కెట్ వాటాను పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

పల్సర్ ఎన్ శ్రేణి ఇప్పటికే కొత్త వేదికపై రూపుదిద్దుకున్నందున పెద్ద మార్పులు ఉండకపోవచ్చని భావిస్తున్నారు. అయితే ఎన్ఎస్ శ్రేణిలో గణనీయమైన మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని ఆటో వర్గాలు చెబుతున్నాయి. కొత్త రూపకల్పన, డిజిటల్ మీటర్ వ్యవస్థ, అదనపు సౌకర్యాలు ఈ నమూనాల్లో చేరవచ్చని సమాచారం. ఫ్లాగ్‌షిప్ నమూనాల్లో ఇంజిన్ పనితీరు మార్పులు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తంగా పల్సర్ శ్రేణిని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతూ యువతను మరింత ఆకర్షించడం కంపెనీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. కొత్త నమూనాల అధికారిక వివరాలు త్వరలో వెల్లడయ్యే అవకాశం ఉంది.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# పాక్‌ను చిత్తు చేసిన భారత్



టీమిండియా అదరగొట్టింది. బ్యాటింగ్‌లో ఇషాన్ కిషన్ విజృంభణకు తోడు, బౌలింగ్‌లో సమష్టి ప్రదర్శనతో దాయాది దేశాన్ని చిత్తుగా ఓడించింది. టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా ఆదివారం కొలంబో వేదికగా జరిగిన మ్యాచ్‌లో 61 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లకు 175 పరుగులు చేసింది. అనంతరం పాక్ ఛేదనలో 18 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఐసీసీ టోర్నీల్లో పాక్‌పై టీమిండియాదే ఆధిపత్యం అని మరోసారి రుజువైంది.

టాస్ గెలిచిన పాకిస్థాన్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో భారత్ తొలి ఇన్నింగ్స్ ఆడింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 175 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ డకౌట్ అయ్యాడు. ఇషాన్ కిషన్ అద్భుతంగా ఆడి 40 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 77 పరుగులు సాధించాడు. ఇషాన్ ధనాధన్ ఆటతో భారత్ భారీ స్కోరు చేసేలా కనిపించింది. కానీ, పాకిస్థాన్ స్పిన్నర్లు రంగంలోకి దిగడంతో పరిస్థితి మారిపోయింది. పరుగులు రావడం నెమ్మదించింది. తిలక్ వర్మ 25, సూర్యకుమార్ యాదవ్ 32 పరుగులు చేశారు. శివమ్ దూబే వేగంగా 27 పరుగులు జోడించగా, రింకూ సింగ్ చివర్లో 11 పరుగులతో మెరిపించాడు. దీంతో భారత్ గౌరవప్రద స్కోర్ నమోదు చేసింది.

భారత్‌ను కట్టడి చేయాలనే ఉద్దేశంతో పాకిస్థాన్ ఏకంగా ఆరుగురు స్పిన్నర్లను రంగంలోకి దించింది. సైమ్ అయూబ్ నాలుగు ఓవర్లలో మూడు వికెట్లు తీశాడు. సల్మాన్ అఘా, ఉస్మాన్ తారిఖ్ , షాహీన్ అఫ్రిది తలో వికెట్ పడగొట్టారు. అయినా భారత బ్యాటర్లు చివరి దశలో కీలక పరుగులు రాబట్టారు.

176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ ఇన్నింగ్స్ ఆరంభంలోనే తడబడింది. తొలి ఓవర్‌లో హార్దిక్ పాండ్యా వికెట్ తీసి ఒత్తిడి మొదలుపెట్టాడు. ఆ తర్వాత బుమ్రా రెండో ఓవర్‌లో వరుసగా రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. అనంతరం కాసేపటికే బాబర్ ఆజామ్‌ను అక్షర్ పటేల్ బౌల్డ్ చేయడంతో పాక్ ఆశలు మరింత దెబ్బతిన్నాయి.

ఉస్మాన్ ఖాన్ మాత్రమే కాస్త పోరాడుతూ 44 పరుగులు చేశాడు. మిగతా బ్యాటర్లు నిలదొక్కుకోలేకపోయారు. చివరకు పాకిస్థాన్ 114 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో పాండ్యా, బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలో రెండు వికెట్లు తీశారు. కుల్దీప్ యాదవ్, తిలక్ వర్మ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.

బ్యాటింగ్‌లో మోస్తరు స్కోర్ చేసినప్పటికీ, బౌలింగ్‌లో పూర్తి ఆధిపత్యం చూపిన భారత్ ఈ మెగా మ్యాచ్‌ను తన ఖాతాలో వేసుకుంది. మొత్తంగా సమష్టి ప్రదర్శనతో టీమిండియా చిరకాల ప్రత్యర్థిపై ఘన విజయం అందుకుంది. టోర్నీలో తదుపరి మ్యాచ్‌లపై ఇప్పుడు అభిమానుల దృష్టి నిలిచింది.

# చెన్నై నౌకాశ్రయంలో భద్రతా సమీక్ష

**మరైన్ గస్తీ, సాంకేతిక పరిశీలన**
**సైనిక్ సమ్మేళనంలో దిశానిర్దేశం**




కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం మహా దర్శకుడు ప్రవీర్ రంజన్ చెన్నై నౌకాశ్రయంలో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. సముద్ర మార్గాల పర్యవేక్షణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందన సామర్థ్యాన్ని అంచనా వేయడానికి మరైన్ కమాండోలతో కలిసి గస్తీ నిర్వహించారు. నౌకాశ్రయ పరిసరాల్లో అమలవుతున్న నిఘా వ్యవస్థలను పరిశీలించారు. ఈ సందర్భంగా నౌకా రాకపోకల నియంత్రణ కేంద్రాన్ని సందర్శించి నౌకల చలనం, మార్గదర్శక భద్రతా చర్యలను సమీక్షించారు. సాంకేతిక ఆధారిత భద్రతా పద్ధతులు నౌకాశ్రయ రక్షణలో కీలకమని పేర్కొన్నారు. ఆధునిక పరికరాల వినియోగంతో అప్రమత్తత పెరుగుతుందని తెలిపారు.

అదే రోజు సైనిక్ సమ్మేళనం నిర్వహించగా, దక్షిణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సైకిల్ యాత్రను అభినందించారు. సిబ్బంది వృత్తి నైపుణ్యాభివృద్ధి, క్రమశిక్షణ, ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. దేశ భద్రతే ప్రధానమనే భావనతో బాధ్యతలు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

చెన్నై, ఎన్నూరు నౌకాశ్రయాల్లో పనిచేస్తున్న ప్రైవేట్ భద్రతా సిబ్బందితో కూడా సమావేశమై సమన్వయం అవసరాన్ని గుర్తుచేశారు. కేంద్ర పారిశ్రామిక భద్రతా దళంతో సన్నిహిత సహకారం ద్వారా సమగ్ర భద్రతను బలోపేతం చేయాలని సూచించారు.

# భారత తదుపరి యుద్ధవిమాన ఇంజిన్ పోటీలో ప్రపంచ దిగ్గజాలు






భారతదేశం చేపట్టిన అధునాతన మధ్యతరహా యుద్ధవిమానం ఏఎంసీఏ ప్రోగ్రామ్ నేపథ్యంలో ప్రపంచ ప్రఖ్యాత ఏరోస్పేస్ సంస్థల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఇంజిన్ సరఫరా మాత్రమే కాకుండా, పూర్తి స్థాయి పారిశ్రామిక భాగస్వామ్యం, సాంకేతిక బదిలీ, దీర్ఘకాల వ్యూహాత్మక సహకారం వంటి అంశాలపై సంస్థలు ఆకర్షణీయ ప్రతిపాదనలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇంజిన్ ఎంపిక సాధారణ కొనుగోలు నిర్ణయం కాకుండా దేశ భద్రత, స్వావలంబనకు సంబంధించిన కీలక అంశంగా మారింది. బ్రిటన్‌కు చెందిన 120 కిలోన్యూటన్ త్రస్ట్ సామర్థ్యంతో కూడిన ఇంజిన్‌ను ఏఎంసీఏ కోసం అందించేందుకు ప్రతిపాదించింది. ముఖ్యంగా 100 శాతం సాంకేతిక బదిలీతో పాటు పూర్తి మేధో సంపత్తి హక్కులను భారత్‌కు ఇవ్వడానికి సిద్ధమని వెల్లడించింది. భారతదేశంలో ప్రత్యేక డిజైన్, తయారీ కేంద్రాలు నెలకొల్పి వేలాది ఉద్యోగాలను సృష్టించాలనే ప్రణాళికను కూడా ప్రకటించింది. యుకే, జర్మనీ తర్వాత భారత్‌ను తమ మూడో ప్రధాన మార్కెట్‌గా అభివృద్ధి చేస్తామని పేర్కొనడం ఈ ప్రతిపాదన ప్రత్యేకతగా నిలిచింది. ఫ్రాన్స్‌కు చెందిన Safran భారత గ్యాస్ టర్బైన్ పరిశోధన సంస్థ జీటీఆర్ఈతో కలిసి కొత్తగా రూపకల్పన చేసిన ఇంజిన్‌ను సహ అభివృద్ధి చేయాలని సూచించింది. త్రస్ట్ లక్ష్యం 120 కిలోన్యూటన్ అయినప్పటికీ ప్రారంభ దశలో 110 కిలోన్యూటన్ సామర్థ్యంతో ప్రారంభమవుతుందని తెలిపింది. పూర్తి సాంకేతిక బదిలీ హామీ ఇచ్చినప్పటికీ గత రక్షణ ఒప్పందాల్లో ఆలస్యాలు చోటుచేసుకున్న నేపథ్యం వ్యూహాత్మక వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. ఇదే సమయంలో అమెరికాకు చెందిన ఇప్పటికే ఎఫ్414 ఇంజిన్ ఒప్పందం ద్వారా భారత్‌తో భాగస్వామ్యంలో ఉంది. సుమారు 80 శాతం సాంకేతిక బదిలీకి అంగీకరించినప్పటికీ పూర్తి మేధో సంపత్తి హక్కులు ఒప్పందంలో భాగం కావడం లేదు. సాంకేతికంగా మూడు సంస్థల ప్రతిపాదనలు త్రస్ట్ పరంగా సమాన స్థాయిలో ఉన్నప్పటికీ వ్యూహాత్మకంగా మేధో సంపత్తి హక్కుల స్వామ్యం కీలక అంశంగా మారింది. ఏఎంసీఏ నమూనాలు అభివృద్ధి దశలోకి ప్రవేశిస్తున్న తరుణంలో ఇంజిన్ ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం రక్షణ కొనుగోలు నిర్ణయం కాకుండా, భవిష్యత్తులో స్వదేశీ సాంకేతిక అభివృద్ధి, ఎగుమతి అవకాశాలు, రక్షణ రంగ స్వావలంబనకు సంబంధించిన నిర్ణయంగా భావిస్తున్నారు.

# హీరక్ ప్రాజెక్టు 46వ వార్షికోత్సవం





సరిహద్దు రహదారి సంస్థకు చెందిన హీరక్ ప్రాజెక్టు 46వ వార్షికోత్సవాన్ని తానక్‌పూర్‌లో ఘనంగా నిర్వహించారు. 1980 ఫిబ్రవరి 15న ప్రారంభమైన ఈ ప్రాజెక్టు నాలుగు దశాబ్దాలుగా వ్యూహాత్మకంగా కీలకమైన, భౌగోళికంగా క్లిష్టమైన ప్రాంతాల్లో సేవలందిస్తోంది. దూర ప్రాంతాలను రవాణా సదుపాయాలతో అనుసంధానం చేస్తూ జాతీయ భద్రత, సామాజిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతోంది. కైలాస్ మానసరోవర్ యాత్ర సందర్భంగా లిపులేఖ్ దారికి వాహన రాకపోకలు సాధ్యమయ్యేలా కీలక పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. లిపులేఖ్ మార్గానికి సమీపం వరకు రహదారి సదుపాయం కల్పించడం ద్వారా యాత్రికులకు సౌలభ్యం కలిగిందన్నారు. తావాఘాట్ - గుంజీ - లిపులేఖ్ మార్గాన్ని జాతీయ రహదారి ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. ఎడమచేతి తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన బస్తర్‌లో కూడా కీలక మౌలిక వసతుల పనులు విజయవంతంగా పూర్తి చేసినట్లు వెల్లడించారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ సిబ్బంది ధైర్యసాహసాలతో పనులు కొనసాగించారని చెప్పారు. “శ్రమేన్ సర్వం సాధ్యం” అనే సూక్తితో హీరక్ ప్రాజెక్టు దేశ సేవలో అంకితభావంతో ముందుకు సాగుతోందని అధికారులు పేర్కొన్నారు. సరిహద్దు ప్రాంతాల అభివృద్ధి, భద్రత బలోపేతానికి ఈ ప్రాజెక్టు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు.

# టేకన్‌పూర్‌లో 44వ అఖిల భారత పోలీసు అశ్వక్రీడల పోటీలు ప్రారంభం

- **సరిహద్దు భద్రతా దళ అకాడమీలో డైరెక్టర్ జనరల్ ప్రవీణ్ కుమార్ ప్రారంభం**
- **దేశవ్యాప్తంగా 19 జట్లు పాల్గొనడం విశేషం**
- **పోలీసు దళాల మధ్య సమన్వయానికి వేదిక**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని టేకన్‌పూర్, గ్వాలియర్‌లో ఉన్న సరిహద్దు భద్రతా దళ అకాడమీలో 44వ అఖిల భారత పోలీసు అశ్వక్రీడల పోటీలు మరియు అశ్వదళ విధి సమ్మేళనాన్ని డైరెక్టర్ జనరల్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. దేశవ్యాప్తంగా పోలీసు దళాల క్రీడా ప్రతిభను ప్రదర్శించే ఈ జాతీయ స్థాయి పోటీకి విశేష ప్రాధాన్యం ఉంది. ఈ ప్రతిష్టాత్మక పోటీలో కేంద్ర సాయుధ పోలీసు దళాలు, వివిధ రాష్ట్ర పోలీసు బలగాల నుంచి మొత్తం 19 జట్లు పాల్గొంటున్నాయి. అడ్డంకులపై గుర్రపు దూకుడు, నృత్య విన్యాసాలు, గుఱ్ఱంపై ఆయుధ ప్రదర్శన, సమతుల్య ప్రదర్శనలు వంటి ఉత్కంఠభరిత విభాగాల్లో పోటీదారులు తమ నైపుణ్యం, ధైర్యం, క్రమశిక్షణను ప్రదర్శించనున్నారు. ఈ పోటీలు కేవలం క్రీడా వేడుక మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా పోలీసు దళాల మధ్య సమన్వయం, పరస్పర విశ్వాసం, వృత్తిపరమైన స్నేహబంధాలను బలోపేతం చేసే వేదికగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు. శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యాన్ని పెంపొందించడంలో అశ్వక్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. దేశ సేవలో ఉన్న పోలీసు బలగాల సామర్థ్యాన్ని ప్రతిబింబించే ఈ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



# గ్రీన్‌ల్యాండ్, ఐస్‌ల్యాండ్‌పై వైమానిక సైనిక విన్యాసాలు

- **సంయుక్తంగా పాల్గొన్న కెనడా, డెన్మార్క్, ఫ్రాన్స్, అమెరికా**
- **ఆర్కిటిక్ ప్రాంతంలో నిఘా, భద్రతా చర్యలు**
- **ఉత్తర అమెరికా సంయుక్త రక్షణ కమాండ్ ఆధ్వర్యంలో వార్షిక కార్యాచరణ**



గ్రీన్‌ల్యాండ్ మరియు ఐస్‌ల్యాండ్ ప్రాంతాలపై కెనడా, డెన్మార్క్, ఫ్రాన్స్, అమెరికా దేశాలు సంయుక్తంగా వైమానిక సైనిక కార్యకలాపాలు, నిఘా చర్యలు చేపట్టాయి. ఆర్కిటిక్ ప్రాంత భద్రతను బలోపేతం చేయడం, గగనతల పర్యవేక్షణ సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా ఈ విన్యాసాలు నిర్వహించారు.

ప్రతి ఏడాది నిర్వహించే “ఆపరేషన్ నోబుల్ డిఫెండర్” అనే ఈ కార్యాచరణను అమెరికా-కెనడా సంయుక్త ఉత్తర అమెరికా రక్షణ కమాండ్ ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఆర్కిటిక్ ప్రాంతంలో గగనతల రక్షణ, తక్షణ ప్రతిస్పందన సామర్థ్యాలను పరీక్షించడమే ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు. ఈ విన్యాసాల్లో ఆధునిక యుద్ధవిమానాలు, నిఘా విమానాలు, రక్షణ సాంకేతిక పరికరాలు వినియోగిస్తున్నారు. గ్రీన్‌ల్యాండ్, ఐస్‌ల్యాండ్ వంటి వ్యూహాత్మక ప్రాధాన్యత గల ప్రాంతాల్లో సంయుక్త సమన్వయాన్ని మెరుగుపరచడం ఈ కార్యాచరణలో భాగమని అధికారులు వెల్లడించారు. ఆర్కిటిక్ ప్రాంత భద్రత అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యత సంతరించుకుంటున్న నేపథ్యంలో ఈ వార్షిక విన్యాసాలు కీలకంగా భావిస్తున్నారు. సభ్య దేశాల మధ్య పరస్పర సహకారం, రక్షణ సమన్వయాన్ని బలోపేతం చేయడంలో ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు.

# భారత తదుపరి యుద్ధవిమాన ఇంజిన్ పోటీలో ప్రపంచ దిగ్గజాలు

- **పూర్తి సాంకేతిక బదిలీ, మేధో సంపత్తి హక్కులపై కీలక చర్చ**
- **ఏఎంసీఏ ప్రాజెక్టుకు వ్యూహాత్మక నిర్ణయం సమీపంలో**

భారతదేశం చేపట్టిన అధునాతన మధ్యతరహా యుద్ధవిమానం ఏఎంసీఏ ప్రోగ్రామ్ నేపథ్యంలో ప్రపంచ ప్రఖ్యాత ఏరోస్పేస్ సంస్థల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఇంజిన్ సరఫరా మాత్రమే కాకుండా, పూర్తి స్థాయి పారిశ్రామిక భాగస్వామ్యం, సాంకేతిక బదిలీ, దీర్ఘకాల వ్యూహాత్మక సహకారం వంటి అంశాలపై సంస్థలు ఆకర్షణీయ ప్రతిపాదనలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇంజిన్ ఎంపిక సాధారణ కొనుగోలు నిర్ణయం కాకుండా దేశ భద్రత, స్వావలంబనకు సంబంధించిన కీలక అంశంగా మారింది. బ్రిటన్‌కు చెందిన 120 కిలోన్యూటన్ త్రస్ట్ సామర్థ్యంతో కూడిన ఇంజిన్‌ను ఏఎంసీఏ కోసం అందించేందుకు ప్రతిపాదించింది. ముఖ్యంగా 100 శాతం సాంకేతిక బదిలీతో పాటు పూర్తి మేధో సంపత్తి హక్కులను భారత్‌కు ఇవ్వడానికి సిద్ధమని వెల్లడించింది. భారతదేశంలో ప్రత్యేక డిజైన్, తయారీ కేంద్రాలు నెలకొల్పి వేలాది ఉద్యోగాలను సృష్టించాలనే ప్రణాళికను కూడా ప్రకటించింది. యుకే, జర్మనీ తర్వాత భారత్‌ను తమ మూడో ప్రధాన మార్కెట్‌గా అభివృద్ధి చేస్తామని పేర్కొనడం ఈ ప్రతిపాదన ప్రత్యేకతగా నిలిచింది. ఫ్రాన్స్‌కు చెందిన Safran భారత గ్యాస్ టర్బైన్ పరిశోధన సంస్థ జీటీఆర్ఈతో కలిసి కొత్తగా రూపకల్పన చేసిన ఇంజిన్‌ను సహ అభివృద్ధి చేయాలని సూచించింది. త్రస్ట్ లక్ష్యం 120 కిలోన్యూటన్ అయినప్పటికీ ప్రారంభ దశలో 110 కిలోన్యూటన్ సామర్థ్యంతో ప్రారంభమవుతుందని తెలిపింది. పూర్తి సాంకేతిక బదిలీ హామీ ఇచ్చినప్పటికీ గత రక్షణ ఒప్పందాల్లో ఆలస్యాలు చోటుచేసుకున్న నేపథ్యం వ్యూహాత్మక వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. ఇదే సమయంలో అమెరికాకు చెందిన ఇప్పటికే ఎఫ్414 ఇంజిన్ ఒప్పందం ద్వారా భారత్‌తో భాగస్వామ్యంలో ఉంది. సుమారు 80 శాతం సాంకేతిక బదిలీకి అంగీకరించినప్పటికీ పూర్తి మేధో సంపత్తి హక్కులు ఒప్పందంలో భాగం కావడం లేదు.

సాంకేతికంగా మూడు సంస్థల ప్రతిపాదనలు త్రస్ట్ పరంగా సమాన స్థాయిలో ఉన్నప్పటికీ వ్యూహాత్మకంగా మేధో సంపత్తి హక్కుల స్వామ్యం కీలక అంశంగా మారింది. ఏఎంసీఏ నమూనాలు అభివృద్ధి దశలోకి ప్రవేశిస్తున్న తరుణంలో ఇంజిన్ ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం రక్షణ కొనుగోలు నిర్ణయం కాకుండా, భవిష్యత్తులో స్వదేశీ సాంకేతిక అభివృద్ధి, ఎగుమతి అవకాశాలు, రక్షణ రంగ స్వావలంబనకు సంబంధించిన నిర్ణయంగా భావిస్తున్నారు.


తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## ట్రెడిషన్‌ను ఫాలో అయిన శిరీష్ – మొదటి శుభలేఖ మావయ్యకే....

అల్లు వారి ఇంట పెళ్లి సందడి మొదలైంది. అల్లు శిరీష్ పెళ్లి మార్చి 6 వతేదీన జరుగనుంది. ఇటీవలే పసుపు దంచుడు కార్యక్రమంలో పెళ్లి పనులు మొదలుపెట్టారు. తాజాగా శుభలేఖలు పంచడం ప్రారంభించారు.
తన పెళ్లికి సంబందించి మొదటి శుభలేఖను మావయ్య మెగాస్టార్ చిరంజీవికి అందజేశారు శిరీష్. తల్లిదండ్రులతో కలిసి మెగాస్టార్ ఇంటికి స్వయంగా వెళ్లిన శిరీష్ పెళ్లి కార్డును చిరంజీవి, ఆయన సతీమణి సురేఖలకు ఇచ్చారు. ఈ ఫొటోను అభిమానులతో పంచుకున్నారు. ఇంటి పెద్దలకే మొదటి శుభలేఖను అందించాలనే సంప్రదాయం చాలా కాలంగా మెగా, అల్లు ఫ్యామిలీలలో కొనసాగుతుందట. ఈ ట్రెడిషన్‌ను ఫాలో అయిన శిరీష్ మెగాస్టార్‌కు తొలి కార్డు అందించినట్లు చెబుతోన్నారు.



ప్రియురాలు నయనిక రెడ్డితో అల్లు శిరీష్ పెళ్లి మార్చి 6న జరుగనుంది. హైదరాబాద్‌లోనే గ్రాండ్‌గా వీరి వివాహం జరుగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ పెళ్లికి మెగా హీరోలతో పాటు టాలీవుడ్ స్టార్స్ మొత్తం అటెండ్ కానున్నట్లు చెబుతున్నారు. బ్యాచ్‌లర్ పార్టీని జనవరి నెలాఖరున దుబాయ్‌లో గ్రాండ్‌గా జరుపుకున్నారు శిరీష్, నయనిక. వీరి ఎంగేజ్మెంట్ గత ఏడాది అక్టోబర్ లో జరిగింది.
గత రెండేళ్లుగా నయనికతో ప్రేమలో ఉన్నారు శిరీష్.పెద్దల అంగీకారంతో ఈ జంట పెళ్లి పీటలు ఎక్కబోతున్నారు.హీరో నితిన్ భార్య షాలిని కారణంగానే శిరీష్, నయనిక మధ్య పరిచయం ఏర్పడిందట. నయనిక రెడ్డి తండ్రి రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నట్లు సమాచారం.




## భారీ అంచనాల మధ్య విడుదలకు సిద్ధంగా 'పెద్ది'.. ?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం పెద్దిపై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని గ్రామీణ నేపథ్యంతో కూడిన మాస్ యాక్షన్ కథగా తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలు, యాక్షన్, గ్రామీణ వాతావరణం కలగలిపిన కథతో సినిమా రూపొందుతుండటంతో మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. విభిన్న పాత్రల సమాహారంగా రూపొందుతున్న ఈ సినిమాకు నటీనటుల ఎంపిక కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. తాజాగా ఫిబ్రవరి 15న దర్శకుడు బుచ్చిబాబు జన్మదినం సందర్భంగా చిత్రబృందం ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. వీడియోలో కనిపించిన దృశ్యాలు, యాక్షన్ సన్నివేశాలు అభిమానులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్ లుక్ మాస్‌గా, తీవ్రతతో కనిపించడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. అయితే అదే రోజున రెండో పాట విడుదల అవుతుందని అభిమానులు భావించినప్పటికీ, ప్రత్యేక వీడియోతోనే సరిపెట్టడంతో కొంత నిరాశ వ్యక్తమైంది. చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్న ఏఆర్ రెహమాన్ పేరు కూడా సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పాటకు సామాజిక మాధ్యమాల్లో మంచి స్పందన లభించింది. రెండో పాట విడుదలపై త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని సమాచారం. గ్రామీణ నేపథ్యంలో మాస్ యాక్షన్ వినోదంగా రూపొందుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. రామ్ చరణ్ కెరీర్‌లో మరో కీలక చిత్రంగా 'పెద్ది' నిలుస్తుందా అనే ఆసక్తి సినీ వర్గాల్లో నెలకొంది.

## ఎంగేజ్‌మెంట్ విషయం దాచిన హీరో..

**డేటింగ్ పేరుతో మోసం చేశాడన్న మమతా మోహన్‌దాస్**

మమతా మోహన్‌దాస్ దక్షిణాది సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి. టాలీవుడ్ ప్రేక్షకులకు 'యమదొంగ' సినిమాతో మరింత చేరువైన ఆమె, నటిగా మాత్రమే కాకుండా గాయనిగానూ మంచి పేరు తెచ్చుకున్నారు. మలయాళ చిత్రసీమలో కెరీర్ ప్రారంభించిన మమతా, తరువాత తెలుగు, తమిళ భాషల్లోనూ వరుస అవకాశాలు అందిపుచ్చుకుని ప్రేక్షకాదరణ పొందారు. సహజమైన నటన, అందమైన తెరపై కనిపించే తీరు, మృదువైన గాత్రం ఆమెకు ప్రత్యేకమైన అభిమాన వర్గాన్ని ఏర్పరిచాయి.
ఇటీవల ప్రముఖ నటి సుహాసిని మణిరత్నం నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న మమతా, తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలను బహిరంగంగా పంచుకున్నారు. ప్రేమ, డేటింగ్ విషయాల్లో ఎదురైన చేదు అనుభవాలను వెల్లడిస్తూ, క్యాన్సర్ తర్వాత జీవితాన్ని సానుకూలంగా చూడాలని భావించానని చెప్పారు. మలయాళ పరిశ్రమకు చెందిన ఓ నటుడు తనను డేటింగ్‌కు ఆహ్వానించాడని, కుటుంబ సభ్యుల అనుమతితో ఆ పరిచయాన్ని కొనసాగించానని తెలిపారు. అయితే ఆ వ్యక్తికి అప్పటికే మరొకరితో నిశ్చితార్థం జరిగిన విషయం తర్వాత తెలిసిందని పేర్కొన్నారు. ఈ విషయం తనను మానసికంగా తీవ్రంగా కలిచివేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.
తరువాత మరో వ్యక్తితో పరిచయం ఏర్పడినా, అతను ప్రేమకంటే తన కెరీర్‌కే ప్రాధాన్యం ఇచ్చాడని చెప్పడంతో ఆ బంధం కూడా ముగిసిపోయిందని తెలిపారు. ఈ అనుభవాలన్నీ తనకు జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్పాయని, ఇప్పుడు తాను మరింత బలంగా మారానని మమతా పేర్కొన్నారు. వ్యాధులతో పోరాడి గెలవడమే కాకుండా, వ్యక్తిగత జీవితంలో ఎదురైన నిరాశలను కూడా ధైర్యంగా ఎదుర్కొన్న ఆమె ప్రయాణం అనేక మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.



## ఒకే రోజు ఐదు ఓటీటీలలో రిలీజ్ కానున్న తమిళ అంథాలజీ మూవీ – టూ మచ్ బోల్డ్


లేటెస్ట్ కోలీవుడ్ అంథాలజీ మూవీ హాట్ స్పాట్ టూ మచ్ ఒకే రోజు ఐదు ఓటీటీలలో రిలీజ్ కాబోతుంది. మూడు ఉప కథలతో తెరకెక్కిన ఈ అంథాలజీ మూవీలో ప్రియా భవానీ శంకర్, తంబి రామయ్య, ఎమ్ఎస్ భాస్కర్, భవానీ శ్రీ, బ్రిగడ సాగా కీలక పాత్రల్లో నటించారు. ఈ తమిళ సినిమాకు విఘ్నేష్‌కార్తిక్ దర్శకత్వం వహించాడు. హాట్ స్పాట్ టూ మచ్ సినిమాకు కోలీవుడ్ హీరో విష్ణువిశాల్ ప్రజెంటర్‌గా వ్యవహరించాడు.





## సింగర్‌గా మారిన హీరోయిన్ రాశీఖన్నా

మహాశివరాత్రి అభిమానులను సర్‌ప్రైజ్ చేసింది రాశీఖన్నా. శివుడిపై తనకున్న భక్తిని పాట రూపంలో చాటుకుంది. సింగర్‌గా మారిన రాశీఖన్నా శివ్ కైలాషోం కే వాసి అనే పాటను పాడింది. శివతత్వాన్ని చాటిచెప్పే ఈ పాటలో రాశీఖన్నా స్వయంగా నటించింది. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం తాను పాడిన పాటను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంది. రాశీఖన్నా పాడిన ఈ పాట సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.
భక్తిని చాటేలా...
'శివ్ కైలాషోం కే వాసి' అనేది అహంకారాన్ని నాశనం చేయడంతో అంతరంగాన్ని మేల్కొల్పుతూ.... అతీంద్రియత శక్తి అయిన అయిన మహా దేవుడి మీద భక్తిని చాటేలా ఉంటుందని రాశీఖన్నా అన్నది. విశిష్టమైన మహాశివరాత్రి రోజున పాట పాడటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపింది. రాశీఖన్నా స్వరం, పాటలో ఆమె కనిపించిన తీరు, పలికించిన భావోద్వేగాలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఈ పాటకు సోహమ్ సుతర్ దర్శకత్వం వహించాడు. స్పర్శ్, జెహేష్, తనిష్క్ సేథ్, వ్యాంపైర్ మ్యూజిక్ కలిసి సంగీతం అందించారు. వేదాన్ష్ శశ్వాత్ మిశ్రా మ్యూజిక్ సూపర్‌విజన్ అందించాడు. రాశీఖన్నా సింగర్‌గా మారడం ఇదే ఫస్ట్ టైమ్ కాదు. గతంలో పలు జోరు, జవాన్, ప్రతిరోజు పండగేతో పాటు మరికొన్ని సినిమాల్లో పాటలు పాడింది.
సంక్రాంతికి వస్తున్నాం హిందీ రీమేక్‌లో అక్షయ్ కుమార్ కు జోడీగా రాశీఖన్నా నటిస్తోంది. తెలుగులో రాశీఖన్నా హీరోయిన్‌గా నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ రిలీజ్‌కు రెడీగా ఉంది. పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన ఈ మూవీకి హరీష్ శంకర్ దర్శకత్వం వహించాడు. షాహిద్ కపూర్, విజయ్ సేతుపతితో కలిసి 'ఫర్జీ 2', విక్రాంత్ మాస్సేతో కలిసి 'తలఖోన్ మే ఏక్', ఆర్. మాధవన్‌తో కలిసి 'థ్రిల్లర్ బ్రిడ్జ్' అనే వెబ్ సిరీస్‌లు చేస్తోంది.




## 'స్వయంభూ' టీజర్‌పై చర్చ రగిలించిన నిఖిల్ పోస్ట్.. ఎవరిని ఉద్దేశించి ఆ వ్యాఖ్య?

థ్రిల్లర్ సినిమాలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న యువ హీరో నిఖిల్ సిద్ధార్థ ప్రస్తుతం భారీ స్థాయిలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం స్వయంభూ ద్వారా ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్ర టీజర్ మంచి స్పందన అందుకుంది. ఆకట్టుకునే దృశ్యాలు, నేపథ్య సంగీతం, యాక్షన్ అంశాలతో టీజర్ సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం పొందింది.
అయితే టీజర్‌కు వచ్చిన ప్రశంసలతో పాటు నిఖిల్ చేసిన ఒక వ్యాఖ్య సినీ వర్గాల్లో చర్చకు దారితీసింది. సాంకేతిక సమస్యల కారణంగా టీజర్‌ను ఉన్నత స్పష్టతతో మళ్లీ విడుదల చేసిన సందర్భంగా, "ఇటీవల వచ్చిన ఒక సినిమాలా మా చిత్రంలో కృత్రిమ మేధస్సు వినియోగం లేదు" అని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యతో సామాజిక మాధ్యమాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి.ఇటీవల కొన్ని చిత్రాల్లో కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతిక వినియోగంపై విమర్శలు వచ్చిన నేపథ్యంలో నిఖిల్ వ్యాఖ్యకు మరింత ప్రాధాన్యం లభించింది. ఆయన ఏ చిత్రాన్ని ఉద్దేశించి మాట్లాడారన్న దానిపై స్పష్టత లేకపోయినా, ఈ వ్యాఖ్య పరిశ్రమలో సాంకేతిక వినియోగంపై మరోసారి చర్చ మొదలయ్యేలా చేసింది.
కొంతమంది నిఖిల్ పారదర్శకతను అభినందిస్తుండగా, మరికొందరు పోలిక అవసరం లేదని అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా టీజర్ కంటే ఎక్కువగా ఈ వ్యాఖ్యే చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న 'స్వయంభూ' చిత్రానికి ఈ వివాదం అదనపు ప్రచారం తెచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విడుదల తేదీపై త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని చిత్రబృందం సూచిస్తోంది.

## ఆయనతో వీడియోలు చేసిన తర్వాత ఇంట్లోకి రానివ్వలేదు..

### నటి ఇనయా సుల్తానా ఆవేదన

సినిమాల్లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకోవాలనేలక్ష్యంతోసినీరంగంలోకి అడుగుపెట్టిన నటి ఇనయా సుల్తానా, ఆశించిన స్థాయిలో అవకాశాలు రాకపోయినా తన ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. రియాలిటీ కార్యక్రమం ద్వారా గుర్తింపు పొందిన ఆమె, ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉంటూ అభిమానులతో అనుసంధానం కొనసాగిస్తున్నారు. ఇటీవల తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అనుభవాలను ఒక ఇంటర్వ్యూలో పంచుకోవడంతో మరోసారి వార్తల్లో నిలిచారు. దర్శకుడు రామ్ గోపాల్ వర్మతో కలిసి చేసిన నృత్య వీడియో వైరల్ కావడం తర్వాత తన జీవితంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని ఇనయా తెలిపారు. ఆ వీడియో కారణంగా కుటుంబ సభ్యులు తీవ్రంగా బాధపడ్డారని, కొంతకాలం పాటు తనను ఇంట్లోకి రానివ్వలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ మద్దతు లేకుండానే సినీ రంగంలోకి వచ్చిన తాను చిన్నప్పటి నుంచే నటిగా ఎదగాలని కలలు కనేదానినని చెప్పారు. వైరల్ వీడియో తర్వాత బంధువుల నుంచి కూడా విమర్శలు ఎదుర్కొన్నానని, ఇంటి నుంచి కేవలం కొద్దిపాటి డబ్బుతో బయటకు వచ్చి హైదరాబాద్‌లో చిన్న చిన్న పాత్రలు చేస్తూ జీవితం సాగించాల్సి వచ్చిందని తెలిపారు. హాస్టల్ ఖర్చులు భరించడానికి కూడా కష్టపడిన రోజులు ఉన్నాయని ఆమె గుర్తుచేసుకున్నారు. సినీ రంగంలో అవకాశాల కోసం ప్రయత్నించే సమయంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని, అనైతిక ఒత్తిడులను ఎదుర్కొన్నానని ఇనయా వెల్లడించారు. అలాంటి పరిస్థితుల్లో కొన్ని అవకాశాలను వదులుకున్నానని, ప్రస్తుతం మాత్రం ఎలాంటి రాజీలు లేకుండా మంచి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. నిజాయితీతోనే సినీ రంగంలో నిలబడాలని తన లక్ష్యమని చెప్పారు. తన వల్ల కుటుంబ సభ్యులు, ముఖ్యంగా తల్లి బాధపడుతున్నారని చెప్పిన ఇనయా భావోద్వేగానికి గురయ్యారు. బయటకు కనిపించే జీవితం ఒకలా ఉంటే, లోపల అనుభవించే బాధలు మరోలా ఉంటాయని, సామాజిక మాధ్యమాల్లో కనిపించే ఆనందం వెనుక ఎన్నో కష్టాలు ఉంటాయని ఆమె తెలిపారు. సినీ ప్రయాణంలో ఎదురైన ఈ అనుభవాలు తనను మరింత బలంగా మార్చాయని ఇనయా సుల్తానా పేర్కొన్నారు.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in